# తెలంగాణ గిరిజన
# సంక్షేమ గురుకుల
# విద్యాలయాల సంస్థ

## తెలుగు

## బ్రిడ్జి కోర్సు

| క్ర ,సం | విషయం | పేజీ.సం |
| --- | --- | --- |
| 1 | భాషా పరిచయం. | 3 |
| 2 | భాషోత్పత్తి వాదాలు. | 4 |
| 3 | ధ్వని ఉత్పత్తి స్థానాలు. | 5-9 |
| 4 | భాషాభాగాలు. | 10-22 |
| 5 | పదజాల వినియోగం. | 23-31 |
| 6 | అవగాహన-ప్రతి స్పందన. | 32-40 |
| 7 | స్వీయరచన | 41-60 |
| 8 | వ్యాకరణం | 60-72 |

## 1.భాషా పరిచయం

- భాష్అనగా **భాషించడం** అని అర్థం.
- భాష్ అన్న **సంస్కృత** ధాతువు నుండి భాష అనే పదం జనించింది.
- మానవుడికి ఉన్న అనంతమైన శక్తి భాషించడం.
- సకల జీవరాశి నుండి మానవుడిని వేరు చేసిన శక్తివంతమైన సాధనం-**భాష**
- మానవుడు తన మనోగత భావాలను వ్యక్తీకరించడానికి అనువుగా తయారు చేసుకున్న కంఠధ్వనులసముదాయాన్ని భాష అని అంటారు.

### భాష నిర్వచనాలు;

- మానవులు భాషాపరమైన ప్రవర్తనను అలవర్చుకోవడానికి సహకరించే మేధాశక్తి భాష
- పరిమిత సాధనాలను అపరిమితంగా వాడుక చేసేది భాష.
- మనసులోని భావాన్ని ఏ పదాల ద్వారా ఏ వాక్యాల ద్వారా ఎదుటి వారికి అందిస్తారు అదే భాష
- అనంతమైన వాక్యాల సముదాయమే భాష.

2.భాషోత్పత్తి వాదాలు ; భాష పుట్టుపూర్వోత్తరాల గురించి తెలియజేసే వాదాలను భాషా వాదాలుఅంటారు.

- **దైవ దత్త వాదం**: మానవుని సృష్టించిన భగవంతుడే భాషను కూడా ప్రసాదించాడని కొందరు భావిస్తారు. వారే దైవత్వ వాదులు.
- **భౌ,భౌ వాదం**: మానవుడు తన చుట్టూ ఉండే ప్రాణులు చేసే శబ్దాలు అనుకరించడం వల్ల భాష జనించి ఉంటుందని చెప్పే వాదమే.భౌ,భౌ వాదం. దీనిని అనుకరణ వాదం అని కూడా అంటారు
- **డింగ్ డాంగ్ వాదం**: ప్రకృతి నుంచి గ్రహించిన ధ్వనులను ఆదిమానవుడు అతీంద్రియ సంబంధాల ప్రభావం వల్ల వాక్రూపకంగా మార్చుకున్నాడు అనేది ఈ వాదం.
- **పూ,పూ వాదం:** మానవుడు తనకు నొప్పి భయమా చర్య మొదలగునవి కలిగినప్పుడు కొన్ని ప్రత్యేకమైన ధ్వనులు చేస్తాడని వాటి మూలంగానే భాష జన్మించి ఉంటుందని చెప్పే వాదనే పూ,పూ వాదం.
- **ధాతువాదం**: భాషకు మూలం కొన్ని దాతువులని అలాంటి దాతువులనిఆధారంగానే భాష జన్మించిందని పేర్కొన్న సిద్ధాంతమే ధాతువాదం.
- **క్రమ పరిణామం వికాస వాదం**: మానవుడు ప్రాచీన జంతుజాలం నుండి పరిణమించడానికి అతని ఆకారం అతని శరీర నిర్మాణం ప్రవృత్తులు క్రమంగా పరిణమించాలని అలాగే భాష కూడా క్రమేణా పరిణమించి ఉంటుందని చెప్పే సిద్ధాంతం క్రమ పరిణామ వాదం.
- **సంపాదన వాదం:** విజ్ఞానం జన్మ సిద్ధం కాదని అనుభవం ద్వారా విజ్ఞానం అలవడుతుంది అని పేర్కొన్న వాదమే సంపాదన వాదం దీనిని అనుభవవాదం అని కూడా అంటారు
- **స్వతస్సిద్ధ:వాదం**: భాష జన్మతః అలవడుతుందని అనుభవాలు కేవలం బావ ఉద్దీపన కలిగిస్తాయని వాదం బలపరుస్తుంది

## తెలుగు అనే పదం ఏర్పడిన విదానం :

- తెలుగు- తెనుగు -త్రిలింగ దేశ వ్యవహారమైన భాష తెలుగు.
- శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం అనేమూడు లింగాల మధ్య పద్రేశాన్ని త్రిలింగ దేశం అని, ఈ ప్రాంతంలోని వారు మాట్లాడేభాష త్రిలింగ భాష అని వ్యవహారం.
- త్రిలింగ భాష తెలుగు భాషగా రూపాంతరం చెందింది. '
- తెనుగు' దీనికిపర్యాయ పదం . తెలుగు భాష సంస్కృత, ప్రాకృత అక్షరాలతో ఏర్పడిన మిశమ్ర భాష.

❖

## 3.ధ్వని ఉత్పత్తి స్థానాలు

- ❖ **అర్థ వంతమైన ద్వనుల సముదాయం భాష**
- ❖ **నిర్దిష్టమైన ద్వనులకు సరైన భావ వ్యక్తీకరన తోడైనప్పుడు భాషలు ఏర్పడతాయి**
- ❖ **ద్వనులు పదాంశాలుగా ,పదాంశాలు పదాలుగా ,పదాలు వాక్యాలుగా తయారవుతాయి**
- ❖ **ఒక ద్వనిమానవుడి నోటి ద్వారా భయటకి వేలువడటానికి ముఖ యంత్రములో జరిగే చర్యలను వివరించేది ద్వని శాస్త్ర**
- ❖ మానవుడు తన మనోభావాలను ఎదుటివారికి వ్యక్తీకరించడానికి ఉపయోగించే శబ్దాన్ని ధ్వనిఅంటారు

ధ్వని ప్రధానంగా రెండు విధాలు

- ♦ వాగ్రూప ధ్వని: వాక్కు రూపంలో వ్యక్తపరిచేది.
- ♦ సంకేత ధ్వని: సంకేతాల ద్వారా తెలిపేది.

స్థానం కరణం ప్రయత్నం ఈ మూడింటి సంయోగం వల్ల ధ్వని ఉత్పత్తి అవుతుంది వీటి ఉత్పత్తి స్థానం లేదా వాగ్ ఇంద్రియాలు అంటారు

ధ్వని ఉత్పత్తి స్థానం నాభి అచటి నుండి కేవలం ప్రయత్నం ప్రారంభమై నోటిదాకా వచ్చిన నోటిలోని నాలుక ద్వారా ఇంకా ఇతరములైన నోటి ద్వారా బయటకు వస్తుంది ఇలా రావడానికి స్థాన కరణ ప్రయత్నం అని అంటారు.

- ✓ **స్థానం**: కదలిక లేని అవయవం స్థానం ముఖ కుహరంలో కరణం తాకే ప్రదేశమే స్థానం.

ఉదా: పై పెదవి, పై దంతాలు, దంత మూలం, తాలువు, అంగిలి

- ✓ **కరణం**: కదలిక గల అవయవాలు అన్నింటిని కారణం అంటారు.

క్రింది పెదవి, నాలుక, లంబిక, (కోన, మధ్య, మొదలు)

- ✓ **ప్రయత్నం**:ఊపిరితిత్తుల నుండి వెలువడే గాలి కంఠబిలంపెదవుల దాకా ఉన్న ప్రాంతంలో పొందే మార్పులు ప్రయత్నం అంటారు.

స్థాన, కరణ, ప్రయత్నం భేదం చేత ధ్వని ఉత్పన్నమవుతుంది

**వర్ణం**: ఒకేసారి పలుకుట కొరకు వీలైన ధ్వని

అ-ఒక వర్ణం

మ్

మ     అనే అక్షరం ఏర్పడింది.

అ

**అక్షరం**: ఒకేసారి పలుకుటకు వీలైన వర్ణ సముదాయం

క్షరం కానిది ,నాశనం లేనిది ,సర్వకాల సర్వావస్థలయందు నాశనం లేనిది.

స్త్రీ-అనునది ఒక అక్షరం.

ఇది-స్+త్+ర్+ఈ అను నాల్గు వర్ణముల సముదాయం.

వర్ణ సమన్వాయం అనగా-వర్ణమాల సమూహం.

| భాష. | -------. | అక్షరాల సంఖ్య |
|---|---|---|
| తెలుగు. | - | 56 |

**అక్షరాలు- బేధాలు**

I. అచ్చులు 16,
II. హల్లులు 37 ,
III. ఉభయాక్షరాలు 3

- అచ్చులకు --ప్రాణములు ,స్వరములు అని పేర్లు కలవు,స్వరములు స్వతంత్రమైన ఉచ్చారణ కలిగియుండుట
- హల్లులు--వీటికేవ్యంజనములు, ప్రాణులని పేరు. ప్రాణములు(అచ్చులు) కలవు కావున ప్రాణులు. వీటిచే అక్షరాలు స్పష్టంగా కనబడతాయి కాబట్టి వీటికి వీటికేవ్యంజనములు అని పేరు.

ఉదాహరణ: క ఖ గ ఘ ఙ+

చ ఛ జ ఝ ఞ+
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ శ ష స హ ళ

**ఉభయాక్షరాలు**: ఇవి అవసరాన్ని బట్టిఅచ్చులు, హల్లులు గా గ్రహించడం వల్లవీటిఉభయాక్షరములు అంటారు . ఉదా:ం బిందువు సున్న (అర్ధబిందువు/అరసున్న) ః విసర్

**అచ్చు లు అందలి భేదములు:**

- హ్రస్వములు: ఏకమాత్రకాలంలో పలుకబడేవి.ఉదా:అ,ఇ,ఉ,ఋ లు (ఏక మాత్రకాలము అనగా,కనురెప్పపాటు కాలం)
- దీర్ఘములు: పొడవుగా ఉండేవి అంటే ద్విమాత్రకాలంలో పలుకబడేవి ఉదా:ఆ,ఈ,ఊ,ౠ
- ప్లుతములు: మూడు మాతల్ర కాలం లో పలుకబడేవి. ఉదా- ఐ,ఈ
- వక్రములు: వక్రము అంటేవంకర. వంకరగా ఉండేఅక్షరాలను వక్రములు అంటారు .ఉదాహరణ :ఎ,ఏ,ఒ,ఓ...
- వక్రతములు: మిక్కిలి వంకరగా ఉండేఅక్షరాలు. ఉదా:ఐ,ఔ

**హల్లులు భేదములు:**

- సరళములు : సులభముగా పలుక బడేవి. వీటికేనాదములు అని పేరు .ఉదాహరణ: గ, జ, డ, ద, బ లు
- పరుష ఉదా ములు: కఠినముగా పలక బడేవి. వీటికి శ్వాసములు అని పేరు. ఉదా: క,చ,ట,త,ప లు స్థిరములు:
- పరుషములు, సరళములు కానివి స్థిరములు. ఉదా: పరుష సరళములు కానీ మిగిలిన మొత్తం అక్షరాలు
- వర్గములు :వర్గం అంటేసమూహం అని అర్థం. మొత్తం ఇవి 5. పతీర వర్గంలో ఐదు అక్షరాలు ఉంటాయి
    I. 'క 'వర్గము – క ఖ గ ఘ ఙ
    II. 'చ' వర్గము – చ చ జ ఝ ఞ
    III. 'ట'వర్గము – ట ఠ డ ఢ ణ
    IV. త'వర్గము – త థ ద ధ న
    V. 'ప'వర్గము – ప ఫ బ భ మ
- వర్గయుక్కులు :యుక్కు అంటేజత అని అర్థం .వర్గం లో ఉండే 2,4 అక్షరాలు వర్గయుక్కులు. ఉదా- ఖ,ఘ,ఛ,ఝ,ఠ,ఢ,థ,ధ,ఫ,భ
- అనునాసికాలు ముక్కు సహాయంతో పలుకుబడి అక్షరాలు మొత్తం 5ఙ,ఞ,మ,ణ,నా
- స్పర్శములు:స్పర్శ ప్రయత్నం వల్ల పుట్టే అక్షరాలు  క నుండి మ వరకు గల వర్గ అక్షరాలు అన్నీ స్పర్శ లే
- అంతస్థములు: స్పర్శ ప్రయత్నానికి ఉష్మ ప్రయత్నానికి మధ్య ఉండే అక్షరాలుయ,ర,ల,వ,ళ,
- ఉష్మములు: గాలి ఊది పలక బడేవి   ఉదా:.శ,ష,స,హ

❖ అజంతాలు: అచ్+ అంతాలు.అచ్చు అంత మందు గల పదములు . తెలుగు భాష అజంత భాష.

❖ హలంతాలు :హల్లులు అంతమందు గల పదములు సంస్కృతము ,ఆంగ్లము, హిందీ- హాలంత భాష

అభ్యాసము:

1.వర్ణమాలను రాయండి.

2. వర్ణం అనగానేమి?

3.అక్షరం అనగానేమి

4.వక్రములు , వక్రతములు ఏవి ?

5.పరుషములు, సరళములు పేర్కొనండి

6. వర్గయుక్కులు ఏవి ?

7.ఉభయాక్షరములు అనగా ఏవి ?

6. ప్లుతము అంటేఏమిటి ?

7. ఏకమాత్రకాలంలో పలికేవాటిని ఏమంటారు ?

8. వర్ణమాలను ఎన్ని విభాగాలుగా విభజించ వచ్చును ?

9.భాషకు నిర్వచనం ఏమిటి?

## అక్షరోత్పత్తి స్థానం ;

సాధారణంగా అక్షరాలు పలికేటప్పుడు ఒక్కొక్కరి అక్షరం ఒక స్థానం నుండిపలుకుతాం .ఏ అక్షరం ఏ స్థానం నుండి పలుకుతామో వాటిని ఆ అక్షరాల ఉత్పత్తి స్థానాలు అని చెబుతాము.

అవి క్రిందివిధంగా ఉంటాయి.

1.కంఠ్యములు : కంఠము నుండిపుట్టేవి. అ,ఆ క,ఖ,గ,ఘ, హ ,అః

2. తాలవ్యములు: తాలువులు అనగా దౌడల నుండిపుట్టినవి.

ఇవి 9 .ఇ,ఈ,చ,ఛ,జ,ఝ, ఇ+,య ,ర

3.మూర్ధన్యములు: మూర్ధన్యాలు అంటేశిరస్సు నుండిపుట్టేవి.

ఇవి 9 . ఋ,ౠ,ట,ఠ,డ,డ,ణ,ర,శ

4.దంత్యములు: దంతముల నుండిపుట్టేవి.

అవి:లు, లూ,త,థ,ద,ధ,న,ల,స

5.ఓష్ఠ్యములు: ఓష్ఠ్యము అంటేపెదవి. పెదవుల నుండిపుట్టేది

అవి:ప,ఫ,బ,భ,మ

6.కంఠ తాలవ్యములు :కంఠము మరియు తాలువు నుండిపుట్టేవి. ఉదా:ఎ,ఏ

7. కంఠ్యోష్ఠములు : గొంతు మరియు పదవి నుండిపుట్టేవి. ఓ, ఔ

8. దంతోష్ఠ్యము: దంతము మరియు పెదవి నుండిజనించేది. ఉదా: వ

9. అనునాసికములు: ముక్కునుండిపలుక బడేవి. ఉదా:ఙ+,ణ,న,మ

10. అంతస్థములు : స్పర్శములకు, ఊష్మములకు మధ్య ఉండేఅక్షరాలు ఉదా_ య,ర,ల,వ

11.స్పర్శములు: ఉచ్చరించేటప్పుడు నోటిభాగాలను ఎక్కువగా వినియోగించేఅక్షరాలు అన్నీ స్పర్శములు. వర్గములన్నీ స్పర్శములు ఉదా: క- వర్గ ,చ-వర్గ, ట-వర్గ ,త-వర్గ ,ప-వర్గములు.

12.ఊష్మములు: గాలి ఊదిపలుకబడేవి ఊష్మములు. ఉదా: శ,ష,స,హ

అభ్యాసము

1.వర్ణమాలలోని అక్షరములను ఉచ్చరిస్తూ వివిధ అక్షరముల ఉత్పత్తి స్థానములను గుర్తించండి?

పద భేదములు :

పదములు ఏర్పడిన విధానమును;

బట్టి 6 రకము లు గా నిర్ణయించారు

1.తత్సమము:- తత్సమము. అనగా సంస్కృత సమమైన పదములు- ప్రాకృత సమమైన పదములు..

ఉదా: సంస్కృతము-తత్సమము-ప్రాకృతం -సమము

భూ: భువి- అగ్గీ-అగ్గి పితా- పితసిరీ- సిరి గౌః-గోవు గారవం- గారవము .

2. తద్భవము - సంస్కృత, పాకృత భవమైన పుట్టినవి)

ఆకాశము -ఆకసము, ఇంగాలొ- ఇంగలము కుడ్యమ్ - గోడ, అచ్చరా – అచ్చెర ముఖమ్- మొగము,

తద్భవ పదములను వికృతులు అంటారు ,

3. దేశ్యము - త్రిలింగ దేశ వ్య వహారమైన భాష దేశ్యము. శ్రీశైల, ద్రాక్షారామ, కాళేశ్వరములు త్రిలింగాలు, వీటిమధ్య గల పద్రేశములో వాడబడేభాష దేశ్యము ఉదా: ఊరు, పేరు, ఇల్లు, కోట, దూడ - మొ॥

4. అన్యదేశ్యము - ఇతర భాషా పదములను అన్య దేశ్య ములంటా రు ఉ దా: రో డ్డు, బస్సు, కలము. మొ ||

5. గ్రామ్యము - లక్షణ విరుద్ధమైన భాష గ్రామ్యము నిరక్షరాస్యులు మాట్లాడునది ఉ దా: వస్తాడు, తెస్తాడు. వచ్చేది. తెచ్చేవి.. మొ || .

6.అనింద్య గ్రామ్యము - వ్యాకరణ నియమాలకు లోబడకు అర్యపండితుల వ్యవహారమైన భాష అనింద్య గ్రామ్యము.

ఉదా: కఱకంఠుడు, జీవగర్ర, ప్రాణ గొడ్డము , కపిలకన్ను లు వీటిని పైరిసమాసములంటారు. పండితులు వీటిని ప్రయోగించారు . కాబట్టి వీటిని ఒప్పు కోవాలని వాదన.

అభ్యాసము:- క్రిందిపదములను నిర్వచించి ఉదాహరణలివ్వండి.

తత్సమము, తద్భవము , గ్రామ్యము, దేశ్యము అనింద గ్రామ్యము.

**4.భాషాభాగాలు**;వాక్యంలోసే ఉపయోగములో బట్టి పదాలు వివిధ తరగతులుగా విభజించబడింది వీటిని భాష భాగంలు అంటారు .ఇవి

తొమ్మిది రకాలు

I. నామవాచకం
II. సర్వనామం
III. విశేషణం
IV. క్రియ
V. అవ్యయం
VI. క్రియా విశేషణం
VII. విభక్తులు
VIII. సముచ్చయం
IX. ఆశ్చర్యార్థకం

**నామవాచకం**:ఒక వ్యక్తిని గాని వస్తువులు గాని ప్రదేశములు గాని జాతిని గాని గుణమును గాని తెలిపే పదములు.

నామవాచకము మరియొక పేరు విశేషం

a. **జాతి నామవాచకం:** సమానమైన స్వరూప స్వభావాలు గల వస్తువుల/ ప్రాణుల సమూహానికి జాతి అని పేరు దీనిని సామాన్య నామవాచకం అని కూడా అంటారు

ఉదాహరణ:రాజు,మంత్రి,పుస్తకం, నాగరం ,ఆవు ,నది,మనిషి.

b. **సంజ్ఞా నామవాచకం::** సంజ్ఞా అంటే గుర్తు అంటే వస్తువులు వ్యక్తులు ప్రదేశాల అంటే గుర్తు అంటే వస్తువులు వ్యక్తులు ప్రదేశాలధ్య అంటే గుర్తు అంటే వస్తువులు వ్యక్తులు ప్రదేశాలను గుర్తించుటకు పెట్టుకున్న పేర్లు.

ఉదాహరణ: అశోకుడు ,నరేంద్రమోడీ, భారతదేశం ,కడప,కామదేనువు, పెన్నా నది ,రామయ్య,మొదలగునవి.

c. **ద్రవ్య నామవాచకం:**ద్రవ్యము, వస్తువువస్తువుల పేర్లను బోధించే నామవాచకాలు.

ఉదాహరణ: బంగారం, వెండి ,గాలి ,నీరు ,కిరోసిన్

d. **.సముదాయ నామవాచకం:**సముదాయం అంటే గుంపు, కొన్ని వస్తువుల ప్రాణుల సమూహాన్ని తెలియజేసేది

ఉదా: మందా ,సైన్యం , తండా ,గుంపు, సంఘం ,గెల ,రాసి,దండు.

e. **గుణ నామవాచకం:** ఒక వస్తువు యొక్క గుణము వర్ణము స్వభావము స్థితి మొదలైన వాటిని తెలియజేసేది

* ఇవి ముఖ్యంగా విశేషణాలు నామవాచకాలు క్రియలు నుండి ఏర్పడతాయి

ఉదా:

**గుణము**-మంచితనము, చీకటి, కఠినత్వం, బలము ,నిజాయితీ, తెలుపు.

**చర్య** -దొంగతనము, కదలిక, నవ్వు.

**స్థితి**-శైశవ ము ,బాల్యము, యవ్వనము, బానిసత్వము.

**అభ్యాసం**

a. **మంచికి** పోతే చెడు ఎదురొచ్చింది ఈ వాక్యంలో **<u>మంచి</u>**అనేది

ఆ:నామం

f. క్రియా నామవాచకం (కృత్తులు):

*దీనిసే ధాతు జ నామవాచకం అంటారు

*ధాతువు అంటే క్రియాధాతువులు పై చేరే ప్రత్యయాలను కృత్ప్రత్యయాలుఅంటారు.

*ఇలా ధాతువుకు కృత్ప్రత్యయాలుచేరినప్పుడు అవి నామవాచకాలు అవుతాయి వీటినే కు కృదంతాలు అంటారు.

కృత్ప్రత్యయాలుచేరి నామవాచకాలు గా రూపాంతరం చెందిన క్రియలను క్రియా నామవాచకాలు అంటారు.

ఉదా:మొలుచు+క=మొలక,

కలుగు+ఇమి=కలిమి,

ఆడు+ట=ఆట

g. **తద్ధితనామవాచకం:**నామవాచకాల మీద వాటి విశేషణాలు మీద చేరే ప్రత్యయాలను తద్ధితప్రత్యయాలు అంటారు.

ఉదాహరణ: రామతత్వం ,దొరతనం,పేదరికం,చెలిమి.

## వచనములు;

ఒకటి ఒకటి కంటే ఎక్కువ గల భేదం ని చెప్పా వాటిని వచనములు.
వచనములన గా చెప్పబడు నది. సంఖ్యను తెలియచేయునవి,

***ఏకవచనము**:ఒక సంఖ్యను ఏక వచనము తెలియచేయునవి.

ఉదా:రాజు, కలము

**నిత్యైక వచనములు:** ఎప్పటికిఏకవచనాలుగా ఉంటాయి.

ఉదా: ఇక్కడ. అక్కడ, ఎక్కడ. మొ॥

***ద్వివచనము** – రెండు సంఖ్యలను తెలియ చేయునది.

ఉదా: ఇద్దరు రాజులు,

***బహువచనము**: మూడు అంతకు మించి సంఖ్యగలది.

ఉదా: రాజులు. రాణులు

**నిత్యబహువచనము :-** కొన్ని ఎప్పటికిబహు వచనంగానేఉంటాయి.

ఉదా:పాలు, బియ్యం, కందులు...

**అభ్యాసము:.**

1.నిత్యైక వచనములు వ్రాయండి .?

2.నిత్యబహువచన పదాలు వ్రాయండి.?

3.వచనములు ఎన్ని ?

**వాచకములు**; స్త్రీ పురుష జాతి భేదములు లింగం అంటారు.దీనిని వాచకం అని కూడా అంటారు.

తెలుగులో మూడు కలవు ద్రావిడ భాషలో లింగ విభజన ప్రధానంగా అర్థాన్ని బట్టి ఉంటుంది.

సంస్కృతంలో శబ్దాన్ని బట్టి ఉంటుంది .

తెలుగులో మూడు లింగములు కలవు

1.**మహద్వాచకం**: పురుషులు వారి విశేషములను మహత్తులు లేక మహత్ వాచకం అంటారు

ఉదాహరణ: రాముడు- బుద్ధిమంతుడు.

రావణుడు -గర్వము కలవాడు.

2.**మహతి వాచకం:** స్త్రీలు వారి విశేషములను మహత్తులు లేక మహతి వాచకం అంటారు.

ఉదాహరణ:సీత- గుణవంతురాలు, రుద్రమదేవి- ధైర్యవంతురాలు.

*ఇందులో స్త్రీ సమం,క్రీడ సమం  అని ఉంటాయి.

**స్త్రీ సమం:**స్త్రీలింగం కాదు కానీ స్త్రీలింగ శబ్దాలు ఏ కార్యం లో అయితేచెప్పబడ్డాయొ ఆ కార్యాలు శ్రీ సమ శబ్దాలు. ఇది ప్రధమ ఏక వచనానికి లోపం అని అర్థం

ఉదాహరణ :చెట్టు, గోడ, బలి ,మొదలైనవి.

**క్లీబసమం**: నపుంసకలింగం శబ్దాలకు సంబంధించిన కార్యాలు ఏవైతే వస్తాయో అవి క్రీడ సమం లకు కూడా వస్తాయి.

ఉదాహరణ:అల్లం,వృక్షం,శరణం.

3.**అమహత్ వాచకం** :వృక్షములను జంతువులను ని జీవులను వాణి విశేషములను ఆ మహత్తులు లేక వాచకం అందురు

ఉదా: గోవు- బహు క్షీర,

ఎవరెస్టు -ఎత్తయినది.

సర్వనామము:నామవాచకము లకు బదులుగా వాడబడే పదములు. తెలుగులో సర్వ మొదలైన శబ్దాలు లేకపోయినా ఆ అర్ధాన్నిచ్చే నీవు,నేను, అన్నీ, కొన్ని ,శబ్దాలను సర్వనామాలు అనే పిలుస్తారు.

ఉదా: అతడు వాడు అది  మొదలగునవి

ఉదా:రావణాసురుడు చెడ్డ వాడు కానీ అతడు రాక్షసులకు రాజు. రావణాసురుడు అనేది నామవాచకం అతడు అనేది సర్వనామం

పురుషములు:

1.**ఉత్తమ పురుష**- మాట్లాడు వానినిసూచించే సర్వనామాలు ------నేను మేము మొదలగునవి.(తాను గురించి చెప్పేది)

**2.మధ్యమ పురుష**- విను వానిని సూచించే సర్వనామాలు--- నీవు మీరు మొదలైనవి.(ఎదుటివారి గురించి చెప్పేవి)

**3.ప్రథమ పురుష**- ఎవరిని లేక దీనిని గూర్చి మాట్లాడుతున్నామో వానిని సూచించేది .----వాడు ఆమె వారు అవి మొదలైనవి.(ఎక్కడో ఉన్న వారిని గురించి చెప్పేవి)

విశేషణం:నామవాచకం లో మరియు సర్వనామములు యొక్క గుణములు తెలియజేయునది

ఉదాహరణ: మంచి ,చెడు ,ఎత్తు, లావు ,పొట్ట, సన్నని ,పెద్ద ,చిన్న ,ఎర్రగా, తెల్లగా ,పుల్లగా, మొదలగునవి.

నల్లని శరీరం కలవాడు కృష్ణుడు ఇక్కడ నల్లని అనేది విశేషణం కృష్ణుడు అనేది విశేషణం

క్రియ: **పనులను స్థితులను తెలియజేసే పదాలు.**

**ఉదా : పల్లవి పని చేస్తుంది.**

- ❖ **ఇక్కడ  పని అనేది క్రియ**

క్రియా పదముల యొక్క మూల రూపం ధాతువు.

తెలుగు క్రియాంత భాష.

క్రియ అనగా ధాతువు. పనిని తెలిపే మాట లేదా చేసే పనిని తెలియజేసే పదాన్ని క్రియ అంటారు.

ఉదా:చదువుతున్నాడు,తింటున్నారు, చూస్తున్నారు మొదలవిశేషం

తెలుగులో క్రియ పదాలు రెండు రకాలు:

**1.సమాపక క్రియ**:వాక్యాన్ని పూర్తి చేసే క్రియలు సమాపక క్రియలు అంటారు

ఉదా 1.వివేక్ తోట కి వచ్చి వెళ్ళాడు .

2. కార్తీక్ పెళ్లి అయ్యింది .

- రకాలు

- **భూతకాల** క్రియ-చదివాడు
- **వర్తమాన కాల క్రియ**-చదువుతున్నాడు
- **భవిష్యత్ కాల క్రియ**-చదవగలడు
- **వ్యతిరేకార్థక క్రియ**-చదవడు
- **తద్ధర్మక క్రియ**-చదువుతాడు
- **విధ్యర్థకం**-చదువుము
- **ప్రార్థనార్థకం**-చదువమ్మా,కొంచెం చదవండి
- **ఆశీశాపార్థకం**-మీకు శుభం కలుగుగాక.

2..**అసమాపక క్రియ.**: వాక్యాన్ని పూర్తి చేయని క్రియను అసమాపక క్రియ అంటారు

ఉదా ; 1.రాధ  బడికి వెళ్ళి

2. శోబ పనికి వచ్చి

రకాలు

- క్వార్థకం-భూత కాలిక అసమాపక క్రియ-వెళ్లి ,తిని,
- వ్యతిరేకార్థం క్వార్థకం-(ధాతువునకు అక చేరును)----వెళ్లక

- శత్రర్థకం-వర్తమాన కాల అసమాపక క్రియ-వెళ్తూ, వస్తూ,
- చేదర్థకం-భవిష్యత్ కాలం అసమాపక క్రియ-వెళ్తే
- తుమున్నర్థకం-ధాతువు అన్ చేరును---తినన్
- అనంతర్యార్థకం-ధాతువుకుడున్చేరును.

**సకర్మక క్రియ**: అనగా కర్మ తో కూడి ఉన్న క్రియ

ఉదా: పోతన భాగవతము ను రచించెను

అనే వాక్యంలో. పోతనభాగవతం. రచించెను

కర్త, కర్మ, క్రియ .అనేవి మూడు ఉన్నాయి కాబట్టి ఇది సకర్మక క్రియ అవుతుంది.

**అకర్మక క్రియ**: అక్షరము అనగా కర్మ లేనిది అని అర్థం

పోతన వెళ్ళెను... అన్నప్పుడు ఇక్కడ దేనిని వెళ్ళను అన్న ప్రశ్న పుట్టదు.

వెళ్ళుట అనే క్రియకు ఆశ్రయం పోతన కావున కర్త.

ఉదా: రాముడు పోయాను

వర్షం పెరిగేను.

## వాక్యం

- అర్థవంతమైన పదముల సముదాయము వాక్యము.
- భాషలో సంపూర్ణమైన అర్థాన్నిచ్చే కనిష్టప్రమాదం వాక్యం.
- యోగ్యత కాంక్ష సహితం బగు నర్థముగల సముదాయము వాక్యము.
    i. **యోగ్యత**-వాక్యం లోని పదాలు పరస్పరం కలిసి ఉండడానికి గల అర్హత (దానికి బాధ కలిగించింది)
    ii. **ఆకాంక్ష**-ఒక పదం విన్న తర్వాత, తర్వాతి పదాలు వినాలని కోరిక కలగడం
    iii. **ఆసత్తి**-వాక్యంలో ఒక పదం ఉచ్చరించినతర్వాత వివరణ లేకుండా చేయడం.

## వాక్య భేదాలు-వాక్య రీతులు

రకాలు

a) సంపూర్ణవాక్యము: సమాపక క్రియలో పూర్తిఅగునట్టివాక్యమును సంపూర్ణవాక్యము లేదా సామాన్య వాక్యము అంటారు. ఉదా: కల్యాణమండపములో వివాహము జరుగుతున్నది.

b) అసంపూర్ణవాక్యము: అసమాపక క్రియలలో వాడిన వాక్యమును అసంపూర్ణవాక్యము అంటారు. ఉదా: నేను దేవాలయమునకు వెళ్ళ

c) అవాంతర వాక్యము: ఒక సంపూర్ణము కాని వాక్యమును, పసంగమ ్ర ున మధ్యలో వచ్చెడివాక్యమును అవాంతర వాక్యము అంటారు. ఉదా: తగిన ఇంధనము లేనిచో విమానము ఎగురలేదు.

d) కర్తరివాక్యం-కర్మ ణివాక్యం: కర్తపధ్రానంగా కలిగేవాక్యాలు కర్తరివాక్యాలు. కర్మ పధ్రానంగా కలిగేవాక్యాలు కర్మణి వాక్యాలు.

   i. ఉదా: రాముడు రాక్షసులను సంహరించాడు - కర్తరివాక్యం;

      1. రామునిచేరాక్షసులు సంహరింపబడిరి - కర్మణి వాక్యం.

   ii. కర్మణిపయో్ర గం అనేదితెలుగు భాషలో సహజంగా లేదు. ఇదిఇతర భాషల నుండితెలుగు లోనికివచ్చింది.

   iii. కర్తరివాక్యంలో కర్తకు పథమ్ర ా విభక్తివస్తుంది, కర్మకు ద్వితీయా విభక్తివస్తుంది. కర్మణివాక్యంలో కర్తకు తృతీయా విభక్తి, కర్మకు పథమ్ర ా విభక్తివస్తుంది.

e) క్త్వార్థకం ' భూత కాలిక అసమాపక క్రియ. దాతువుకు "ఇ" అనేపత్ర్యయం చేరుతుంది ఉదా:వాన కురిసిఎండ కాసింది.

f) శతర్థకం ' వర్తమాన కాల సమాపక క్రియను సూచించేపదాలు. క్రియకు 'తూ' అనేపత్ర్యయం చేరుతుంది ఉదా:నవీన్ నవ్వుతూ మాట్లాడుతున్నాడు

g) చేదర్థకం ' జరిగినప్పుడు అనేఅర్థం ఇచ్చే క్రియ రూపాలు. ధాతువుకు 'తే, ఇతే' అనేపత్ర్యయాలు చేరతాయి ఉదా:వానలు కురిస్తేపంటలు పండుతాయి.

h) అప్యర్థకం ' జరిగినప్పటికీఅనేఅర్థం ఇచ్చే అసమాపక క్రియ పదాలు. ధాతువు కు 'ఇనా' చేరుతుంది ఉదా:వాడికిచదివినా మార్కులు రాలేదు.

i) తుమున్నర్థకం ' ఒక పని నిమిత్తమైన మరియొక పనిని సూచించు క్రియా రూపం ఉదా:పంటలు పండాలంటేవానలు కురవాలి.

j) పత్ర్యక్ష వాక్యము : ఒక వ్యక్తిచెప్పిన మాటలను యథాతథంగా ఉన్నదున్నట్లు చెప్పటం పత్ర్యక్ష కథనం. నేను, మేము, నా, మా వంటిపదాలతో వాక్యాలు మొదలవుతాయి. చెప్పిన మాటలను ఉద్ధరణ చిహ్నాలలో ఉంచుతారు. ఉదా: "నా కన్నా గొప్ప రచయిత తెలుగులో మరొకరు లేరు " అని సుబ్బారావు, వెంకట్రావుతో అన్నాడు.

k) పరోక్ష వాక్యము : వేరేవాళ్లు చెప్పిన దాన్ని మన మాటల్లో చెబితేఅదిపరోక్ష కథనం. ఉదా: తన కన్నా గొప్ప రచయిత తెలుగులో మరొకరు లేరని సుబ్బారావు వెంకట్రావుతో అన్నాడు. ఈ రెండూ అనుకరణాలే. అనుకరణంలో అంతా చెప్పి చివరికి "అని" అనేదాన్ని వాడతాం. దీనికిఅనుకారకం అని పేరు. ఇతరులు చెప్పిన దాన్ని, లేక తాను చెప్పిన దాన్ని ఉన్నదిఉన్నట్లుగా అనుకరించి చెప్పడం పత్ర్యక్షానుకృతి. ఉదా: నేను నీతో "నేను రాను" అని చెప్పాను.అనుకరించిన

దానిలోని విషయాన్ని లేదా అభిప్రాయాన్ని మాత్రమే అనుకరించడం పరోక్షానుకృతి. ఉదా: నేను నీతో రానని చెప్పాను.

l) **నిశ్చయార్ధకంవాక్యాలు**-"సామాన్య వాక్యం లో అతి సామాన్య వాక్యం"

   i. ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి- ఆమె పేరు రమవ్యతిరేక అర్ధరూపాలు కూడా ఉండవచ్చు- ఆమె పేరు రమ కాదు

m) **ప్రశ్నార్ధక వాక్యాలు**:నిశ్చయార్ధకంవాక్యంల మీద"ఆ"అనే ప్రశ్నార్ధకప్రత్యయంచేరితేప్రశ్నార్ధక రూపాలు ఏర్పడును.

   a. ఆమె పేరు రమ-నిశ్చయార్ధకంవాక్యం.
   b. ఆమె పేరు రమ+ఆ= ఆమె పేరు రమా?

n) **ఆశ్చర్యార్ధక వాక్యాలు**: సంతోషం ఆశ్చర్యం భయం మొదలైన వాటిని తెలియజేసే పదాలు

   i. ఉదా: ఆమె పేరు రమా!

o) **విద్యార్థక వాక్యం**:విధులను ఆజ్ఞలను పనులను తెలియజేయు క్రియలు రూపము

p) *సాధారణంగా విద్యార్థకం మధ్యమ పురుష క్రియలకు మాత్రమే ఉండును.

q) *కానీ ధాతువు నకునదీ చేర్చగాఏర్పడిన విద్యార్థకం ప్రథమ పురుష క్రియలకు కూడా వర్తించును

   i. ఉదా: మీరు చదవండి

r) **ప్రార్ధనాత్మక వాక్యం**: అమ్మా,నాన్న, దయచేసి,కాస్త, మొదలగు పదాల తో కలిసి ఉండును.

s) **అనుమతి వాక్యం**: అనుమతి ఇవ్వడం ,తీసుకోవడం

## క్రియా రహిత- క్రియ సహిత వాక్యాలు

**క్రియా రహిత వాక్యం-**

*ఏదేని ఒక వాక్యంలో క్రియ లేని ఎడల ఆ వాక్యాన్నిక్రియారహిత వాక్యంఅంటారు.

ఉదా: రాముడు బుద్ధిమంతుడు .

అనిత సుగుణవంతురాలు.

అతడు సుధీరు.

**క్రియా సహితవాక్యం-**

*ఏదేని ఒక వాక్యంలో క్రియ ఉన్న ఎడల ఆ వాక్యానికిక్రియా వాక్యం అంటారు.

ఉదా: శ్రీ రాముడు రావణుడిని సంహరించెను.

అన్నపూర్ణ వంద మందికి భోజనం వండాను.

క్రియా సహిత వాక్యాలు

**ఎ.అకర్తృకవాక్యం:** కర్త లేని వాక్యము అని అర్థం

ఉదా: నాకు ఆకలిగా ఉన్నది

**బి.అకర్మకవాక్యం:**కర్మ లేని వాక్యము

ఉదా: అతడు ఎడ్చుచున్నాడు.

**సి.సకర్మక వాక్యం:**కర్మ ఉన్నటువంటి వాక్యం అని అర్థం

ఉదా: ఆమె అన్నం వండింది

## వాక్యనిర్మాణం ను బట్టి మూడు రకములు

I. **సామాన్య వాక్యం--***ఒక సమాపక క్రియ తో కూడిన వాక్యం.

**ఉదా:**శ్రీరాముడు అయోధ్యను పాలించాడు

II. సంశ్లిష్ట వాక్యం--*ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలు కలిగి ఉండి ఒక సమాపక క్రియ కలిగిన వాక్యం.

*రెండు సామాన్య వాక్యాల ను సులభంగా విభజించుట కు వీలులేని వాక్యాలు.

III. సంయుక్తవాక్యం--రెండు లేదా అంతకంటే ఎక్కువ సమాపక క్రియలు గల వాక్యమును సంయుక్త వాక్యం **అంటారు**

## v.అవ్యయం:

వ్యయము అనగా నశించేది అవ్యయము అనగా నశించునది. లింగ వచన విభక్తులు చేరిన మార్పు చెందని పదాల అనగా స్త్రీ పురుష లింగ మైన ఏక బహువచనం అయిన ఈ విభక్తులు అయినా ఒకటే పదాలు ఉంటాయి.

ఉదా:ఆహా, అయ్యో మొదలైనవి.

**vi.క్రియా విశేషణం:**క్రియలను విశేషించి పదములు క్రియా విశేషణం అంటారు ఉదా:అర్జునుడు వేగంగా బాణాలు సంధించాడు.

పై వాక్యంలో సందిస్తాడు-అను క్రియనువిశేషించుఅనగా "వేగంగా" అను పదము క్రియా విశేషణం.

**vii.విభక్తులు:** ఒక వాక్యంలోని వేర్వేరు పదములకు అన్వయము కలిగించు పదాలను విభక్తులు అందరు.

ఉదా: చెరువు నందు నీళ్లు ఉన్నాయి.

ఈ వాక్యంలో చెరువుకు నీళ్లకు మధ్య గల సంబంధాన్ని సూచించు అందున అనునది విభక్తి దీనినే విభక్తి ప్రత్యయము అని కూడా అంటారు.

విభక్తి అంటే సామాన్యఅర్థం-విభాగం. ప్రత్యయాలు,స్వతంత్రంగా వ్యవహారించలేవు.

విభక్తిపదాలు స్వతంత్రంగా వ్యవహరిస్తాయి.

| విభక్తులు. | | ప్రత్యయాలు |
|---|---|---|
| ప్రధమ. | ----------- | డు, ము ,వు ,లు |
| ద్వితీయ. | ------------ | నిన్,నున్ ,లన్,గూర్చి, గురించి |
| తృతీయ. | ---------- | చేతన్,చేన్,తోడన్, తోన్ |
| చతుర్ది | ---------- | కొఱకున్ ,కై పంచమివలనన్ ,వలన్,కంటెన్, పట్టి |
| షష్టి | ----------- | కిన్,కున్ ,యొక్క, లోన్, లోపలన్ |
| సప్తమి. | ----------- | అందున్న,న న్ |

viii.సముచ్చయము: పదములను ఒకదానితో ఒకటి కలుపుటకు ఉపయోగపడేవి.

నున్-ఇది ఒక వారం చివర గల పదాల తర్వాత వస్తుంది

రాముడునున్.(ఉపకారం)

యున్-మిగిలిన అన్నిటికీ ఇది వస్తుంది.

ఉదా:సీతయున్

ix.ఆశ్చర్యార్థకంలు:ఆశ్చర్యము,సంతోషము,భయము,జుగుప్స, మున్నగు,వానిని తెలియజేసే పదాలు.

ఉదా: ఆహా! రాముడు ఎంతగుణవంతుడు

అయ్యో! సీతకు ఎన్ని కష్టములు వచ్చెను

కాలములు:

**i.భూతకాలం:** జరిగి పోయిన లేదా గతించిన కాలమును భూతకాలం అంటారు. ఉదా:చదివాడు,తిన్నాడు, వచ్చాడు ,చూశాడు,వెళ్లాడు,మొదలగునవి.

**ii.వర్తమాన కాలం:**జరుగుతున్న లేదా ప్రస్తుత పని గురించి తెలిపేది

**ఉదా**:చదువుచున్నాను,తింటున్నాను,చూస్తున్నాను,మొదలగునవి.

**iii.భవిష్యత్ కాలం:** జరగబోయే కాలాన్ని తెలిపేది.

ఉదాహరణ :చదవగలరు ,తింటాడు, చూస్తాడు మొదలగునవి.

**iv.తద్ధర్మ కాలం**:పై మూడు కాలాలలో అనగా ఎల్లప్పుడు జరిగే విషయాలు తెలిపేవి.ఉదా:సూర్యుడు ఉదయించెను, నదులు ప్రవహించును మొదలగునవి.

**పురుషములు**:

**1.ఉత్తమ పురుష**-మాట్లాడు వానినిసూచించే సర్వనామాలు ------నేను మేము మొదలగునవి.

2.**మధ్యమ పురుష**- విను వానిని సూచించేసర్వనామాలు--- నీవు మీరు మొదలైనవి

3. **ప్రథమ పురుష**- ఎవరిని లేక దీనిని గూర్చి మాట్లాడుతున్నామో వానిని సూచించేది .

వాడు ఆమె వారు అవి మొదలైనవి.

**విరామ చిహ్న ములు**:మనం చదివేటప్పుడు వ్రాసేటప్పుడు పదాల మధ్య వాక్యాల మధ్య విరామం ను సూచించే గుర్తులను విరామచిహ్నలు అంటారు.

తెలుగులో దాదాపు పది రకాల విరామచిహ్నలు కలవు

a. **బిందువు లేక ఫుల్స్టాప్(.)**: దీన్ని వాక్యం పూర్తిఅయినప్పుడు ఉపయోగిస్తారు. ఉదా: నేను విశ్రాంతి తీసుకుంటున్నాను.
b. **వాక్యాంశబిందువు లేక కామ(,)**: చెప్పవలసిన అంశం పూర్తికానప్పుడు అసమాపక క్రియలు ఉపయోగించినప్పుడు(,) ను ఉపయోగిస్తాము ఉదా: రాముడు, కృష్ణుడు బజారుకు వెళ్లి కూరలు కొని, ఇంటికివచ్చారు .-
c. **అర్థ బిందువు లేదా సెమికోలన్**(;)పెద్దవాక్యం లో వచ్చే చిన్న వాక్యాలు చివర అర్థబిందువు వస్తుంది. ప్రేమ అడిగిపుచ్చుకునేది కాదు; కానీ కొందరు అడిగినా ప్రేమించరు.
d. **అనుకరణ చిహ్నలు లేదా (కొటేషన్)**("): ఒకరు అన్న మాట చెప్పు నప్పుడు లేదా ముఖ్యమైన అంశము ఎత్తి వాడినప్పుడు అనుకరణ చిహ్నమును ఉపయోగిస్తారు. ఉదా: " ఓం నమో నారాయణాయ" అని నాకు స్వామి మంత్రోపదేశం చేశారు.
e. **ప్రశ్నార్థకం లేదా క్వశ్చన్ మార్క్**(?);ఏదైన విషయమును గూర్చి పశ్నిం ంచినప్పుడు పశ్నార్థకం ఉపయోగిస్తారు. ఉదా: రాముడు ఎక్కడికివెళ్ళాడు?
f. **న్యూన బిందువు లేదా కోలన్**(:): వాక్యము లో వరుసగా కొన్ని పదాల పట్టిక ఇచ్చినప్పుడు న్యూన బిందువు వాడుతారు. కృష్ణునికిపదహారు వేల మందిభార్యలు గలరు. రుక్మిణిసత్యభామ జాంబవతి.......
g. **ఆశ్చర్యార్థకం** (!): ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, భయాన్ని, మెచ్చుకోలు పద్రర్శించినప్పుడు దీనిని ఉపయోగిస్తారు. ఆహా

h. **బ్రాకెట్స్()కుండలీకరణము**:- ముఖ్యమైన పదాల వివరణకు కుండలీకరణమును వాడతారు. ఉదా: దాశరధి (దశరథుని కుమారుడు, గొప్ప వీరుడు (శ్రీరాముడు). **పొడవు గీత** (_): వాక్యం లో వచ్చే విషయాల వివరణకు దీనిని ఉపయోగిస్తారు. ఉదా :రాముడు – యాదవ వంశంలోని బలరాముడు

i. **మూడుచుక్కలు** (… ) చెప్పవలసిన మాటలు లోపించినపుడు అక్కడ ఇంకా చెప్పవల్సినవి ఉన్నాయని ఇచ్చి ఉపయోగిస్తారు. ఉదా: మహారాజు తాను… భార్య…పేరిట ఈ శాసనాన్ని వేయించాడు. చదివేటప్పుడు రాసేటప్పుడు పదాల మధ్య వాక్యాల మధ్య ఎక్కడ ఆగాలో తెలిపేవి విరామ చిహ్నములు.

విరామం అంటే విశ్రాంతి , చిహ్నం అంటేగుర్తు

**అభ్యాసము**:

1.ఒక్కొక్క విరామ చిహ్నమును ఉపయోగించి పదివాక్యాలు రాయండి.

## 4. పదజాల వినియోగం

1. ఇచ్చిన పదాల ద్వారా సొంతవాక్యాలు రాయగలుగుతారు.
2. పదాలకు అర్థాలు,నానార్థాలు,పర్యాయపదాలు,వ్యుత్పత్త్యర్థాలు రాయగలుగుతారు.
3. పకృతి -వికృతులను,జాతీయాలు, సామెతలు గుర్తించడం, అవగాహన చేసుకొని కొత్తపదాలు సొంతవాక్యాల్లో రాయగలుగుతారు.

4. సంశ్లిష్ట, సంయుక్త,కర్తరి,కర్మణి,ప్రత్యక్ష,పరోక్ష వాక్యాలను రాసిమార్పులు-చేర్పులు చేయగలుగుతారు.

పర్యాయపదాలు నిర్వచనం:- ఒక పదానికిఅదేఅర్థాన్నిచ్చే అనేక పదాలు కలిగిన దాన్ని పర్యాయపదం అంటాము.

1.అంగడి = దుకాణము, విపణి,పచారము, పసారు

2.అడవి = అటవి, అరణ్యం, విపినం, గహ్వరము,గహణము, కాన,కాననము,వనము,కాంతారము.

3.ఉంగరం = ఊర్మిక,అంగులీకము,బటువు,

4.ఉదకము = తోయము, పానీయము,అమృతము, నీరు,జలము,వారి,సలీలము

5.ఏనుగు = దంతి, హస్తి,ద్విరదము,

అనేకపము,ద్విపము,సామజము,మాతంగము,గజము,నాగము,కరి,ఇభము.

7.కత్తి = ఖడ్గము,అసి,కృపాణము, కరవాలము,కైదువు, అడిదము.

8.కేతనము = పతాకం, వైజయంతి, ధ్వజము,సిడెము,జెండా, టెక్కెము,పడగ,డాలు

9.చిలుక = కీరము,శుకము,హరి.

10.చీకటి = అంధకారం, తిమిరము,తమిస్రము,తమస్సు

11.భార్య = పత్ని, పాణిగృహీతి, అర్థాంగి, ద్వితీయ,సహధర్మిని, జాయ,దార,పెండ్లాము,ఇల్లాలు,కళత్రము

12.సింహము = మృగేంద్రము, పంచాస్యము,పంచాననము, హర్యక్షము,కేసరి,హరి,కంఠీరవము.

13.స్త్రీ = శ్రీఅబల,నారి,వనిత, మహిళ, అంగన, కామిని,మానిని,లాలన,కాంత,

ముద్దియ,మగువ,సుదతి,పడతి, అతివ, యుగ్మలి, ఇంతి, నవల,నాతి, వెలది,చాన,లేమ,చేలువ,పొలతి

14.పాలు = క్షీరము,దుగ్ధము, పాయస్సు,పాడి

15.వృషభము = సైరిభము,బసవడు, ఆబోతు,గిత్త, ఎద్దు, కోడె.

నానార్థాలు **నిర్వచనం:-ఒక పదానికిఉన్న అనేకమైన అర్థాలను నానార్థాలు అంటారు.

1.అగము = చెట్టు,పర్వతము,పాము

2.అంగజుడు = కుమారుడు,మన్మధుడు.

3.అక్షరము = ఆకాశము,అక్కరము,నీరు

4.అర్ధము = కారణము,అవసరము,పురుషార్ధము,పదానికిగల అర్ధము.

5.అళి = తుమ్మెద, తేలు,కాకి,వరుస,సమూహము.

6.ఆస్యము = ముఖము,నోరు

7.చుక్క = నీటిబొట్టు,నక్షతం

8.కరము = చేయి,తొండము,మేఘము,కిరణము.

9.కుమారుడు = కొడుకు,కుమారస్వామి,బాలుడు

10.కువలయము = కలువ,భూమి

**పకృతి-వికృతులు** నిర్వచనం:-సంస్కృత సమములు తత్సమాలు(పకృత్ర ులు),సంస్కృత ప్రాకృత భవములు తత్భావాలు(వికృతులు).

అంబ-అమ్మ

,అక్షరము-అక్కరము ,

అగ్ని-అగ్గి,

అద్భుతము, అపూర్వము-అబ్బురము

అనాధ-అనద

అమావాస్య-అమవస

ఆకాశము-ఆకసము

ఆధారము-ఆదరువు

ఆశ-ఆస

ఆశ్చర్యము-అచ్చెరువు

ఆహారము-ఓగిరము

ఆజ్ఞ-ఆన

కథ-కత

కన్య-కన్నె

కవి-కయి

కార్యము-కర్జము

కుంతి-గొంతి

కుమారుడు-కొమరుడు

కుఠారము-గొడ్డలి

కులము-కొలము

కృష్ణుడు-కన్నడు

ఖడ్గము-కగ్గము

గ్రహము-గాము

గృహము-గీము

గుణము -గొనము

గౌరవము-గారవము

ఘోరము-గోరము

చంద్రుడు-చందురుడు

చోద్యం-నోదెము

జ్యోతి-జోతి

జ్యోతిషము-జోస్యము

తరంగము-తరంగ

తర్కారి-తక్కెడ

త్యాగం-చాగం

తీరము-దరి

దిశ-దెస

దీపము-దివ్వె

ద్వీపము -దీవి

దుఃఖము-దూకవి

దైవం-దయ్యము

దృఢము- దిటము

ధర్మము- దమ్మము

నిత్యము-నిచ్చలు

**వ్యుత్పత్త్యర్థాలు** నిర్వచనం:-ఒక పదం యొక్క పుట్టుకను గురించి పూర్తిఅర్థం వివరంగా చెప్పేవేవ్యుత్పత్తార్థాలు.

1.జ్వాలా-జ్వలించునది(అగ్ని)

2.పయోనిధి-ఉదకమును ధరించునది(సముద్రము)

3.పన్నగము-పాదములచేపోనిది(పాము)

4.అతిథి-తిథి, వార,నక్షత్రాలు లేకుండా వచ్చేవాడు

5.పుత్రుడు-పున్నామ నరకం నుండిరక్షించువాడు(కుమారుడు)

6.పంచజనుడు-ఐదు భూతములచేజన్మించువాడు(మనిషి)

7.పవనాశనులు-గాలి ఆహారంగా కలవి(పాములు)

8.ముక్కంటి-మూడు కన్నులు కలవాడు(శివుడు)

9.వనజనేత-్రపద్మముల వంటినేత్రాలు కలది(స్త్రీ)

10.ముని-మౌనము దాల్చినవాడు(ఋషి)

జాతీయాలు

నిర్వచనం:-నిగుడార్థాన్ని(రహస్యం) కలిగిఉన్నదాన్ని జాతీయం అంటాం. పదాలకున్న వాచ్యార్థం పోయి లక్ష్యర్థం రావటాన్ని జాతీయం అంటారు.

1.అగ్గిబుక్కుట:-కోపంతో ఉడికిపోవుట-మొదలే కోప్పడేవాడికిమరింత కోపం తెప్పించుట. 34

2.ఒంటికోతి:-ఏకాకి,ఒంటరివాడు-భార్య ,పెళ్లి లేనటువంటివ్యక్తి.

3.కోడిమెదడు:-మతిలేకపోవడం-తెలివితక్కువ వారిగురించి మాట్లాడేసందర్భం

4.నీళ్ళునములు:-సందేహించడం-తప్పుచేసిన వ్యక్తుల పవర్త ్తన గురించి.

5.అడకత్తెరలో పోకచెక్క:-తీవ్రమైన కష్టాలలో ఉండటం

6.దున్నపోతు మీద వాన:-స్పందించకపోవడం-ఎవరేం చెప్పిన పట్టించుకోని వాళ్ళ గురించి.

7.పండిన కుండ:-సిద్ధంగా ఉన్న ది-కొంతమందిఏ పనిచెప్పిన చేయడానికిసిద్ధంగా ఉంటారని అర్థం.

8.చచ్చినపాము:-ఏమి చేయలేనిస్థితి-తమతప్పు తెలుసుకొని మారిన వ్యక్తిని గురించి,మళ్ళీ నిందలు వేయడం తగదని అర్థం.

9.కాకిబలగం:-ఎక్కువ బంధువర్గం కలిగివుండటం-నలుగురికిసహాయం చేసేవారిని గురించి మాట్లాడేసందర్భం. 10.కుక్కబుద్ధి:-స్థిరంగా వుండకపోవడం-నిలకడలేని మనుషుల గురించి తెలిపేసందర్భం

. **సామెతలు** నిర్వచనం:-సంస్కృతములో లోకోక్తులు లేదా న్యాయములు అను వాటిని తెలుగులో సామెతలు అంటారు.లోకోక్తిఅనగా విశేషానుభవం గల పెద్దల మాట.

1. అంత్యనిష్ఠూ రం కన్నా ఆదినిష్ఠూ రం మేలు

2.ఆరేదీపానికివెలుగెక్కువ

3. అడిగేవాడికిచెప్పేవాడు లోకువ

4. అత్తలేని కోడలుత్తమురాలు కోడల్లేని అత్తగుణవంతురాలు

5. అనువు గాని చోట అధికులమనరాదు

6. అభ్యాసం కూసు విద్య

7. అమ్మబోతేఅడివి కొనబోతేకొరివి

8. అయితేఆదివారం కాకుంటేసోమవారం

9. ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం

10. ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత

11. ఇల్లు కట్టిచూడు పెళ్ళి చేసిచూడు

12. ఇంట గెలిచి రచ్చ గెలువు

13. ఇల్లు పీకిపందిరేసినట్టు

14. ఎనుబోతు మీద వాన కురిసినట్టు

15. చెవిటివాని ముందు శంఖమూదినట్టు

16. కందకు లేని దురద కత్తిపీటకెందుకు

17. కత్తిపోటు తప్పినా కలంపోటు తప్పదు

18. కుక్క కాటుకు చెప్పుదెబ్బ

19. కోటివిద్యలూ కూటికొరకే

20. నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు

21. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం

22. పిట్టకొంచెం కూత ఘనం

23. రొట్టెవిరిగినేతిలో పడ్డట్టు

24. వాన రాకడ ప్రాణపోకడ ఎవరికెరుక

25. కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదు

26. మింగమెతుకులేదు మీసాలకు సంపంగినూనె

27. ఆడబోయిన తీర్థము యెదురైనట్లు

28. ఆడలేక మద్దెల వోడు అన్నట్లు

29. ఆదిలొనేహంస పాదు

30. ఏమీ లేని యెడారిలో ఆముదము చెట్టేమహా వృక్షము

పొడుపు కథలు;

1.అందరినీ పైకితీసుకెళ్తాను కానీ నేను మాతం్రవెళ్లలేను నేను ఎవరు జ:నిచ్చెన

2. నాకు కన్నులు చాలా ఉన్నాయి కానీ చూసేదిరెండింటితోనేనేనెవరు జ:నెమలి

3. నామము ఉందిగాని పూజారిని కాదు వాలం ఉంటుందికానీ కోతి ని కాను నేను ఎవర్ని జ.ఉడుత

4. అడవిలో పుట్టిందిఅడవిలో పెరిగిందిమంచి రోజు చూసిందిమన పక్క చేరిందిఏమిటది జ.మంచం

5. రాజు గారితోటలో రోజాపూలు చూచేవారేగాని కోసేవారు లేరు ఏమిటవి జ.నక్షత్రాలు

6. అమ్మ తమ్ముడు ని కాదు కానీ మీ అందరికీమేనమామ ని నేనెవర్ని జ.చందమామ

7. పొట్టివాడికిపుట్టినంత బట్టలు జ.ఉల్లిపాయ

8. అరచేతి కి 60 తూట్లు జ.జల్లెడ

9. ఇంటికికాపలా కాస్తుందికానీ కుక్క కాదు పట్టుకుని వేలాడుతూ ఉందికానీ పడుకోదు జ.తాళం

10. ఏమి లేనమ్మా ఎగిరెగిరిపడుతుందిఅన్ని ఉన్నమ్మ అణిగిమణిగిఉంటుంది జ.విస్తరాకు

11. ఎటు అవతల ఒకరు ఎటు యువతలో ఒకరు ఇద్దరు కలిస్తేగాని రాగాలు రావు జ.పెదవులు

12. రెండు చేతులు ఉంటాయి కానీ పట్టుకో లేడు నాలుగు కాళ్ళు ఉంటాయి

కానీ నడవలేడు ఉంటుంది,కానీముఖము లేదు జ.కుర్చీ

13. చాపలు చుట్టలే పైసలు ఏం చేయలేం జ.ఆకాశం నక్షతం్ర

14. అందమైన చెరువులో ముద్దొచ్చే పిట్టమూతి బంగారం తోకతో నీళ్ళు తాగు జ.దీపం

15. తోక లేని పిట్టతొంబైకోసులు పోతుంది జ.ఉత్తరం

16. పడగవిప్పిన పాత సారిపైలంగా పోతాడు ఎండకు వానకు లొంగడు గాలికిగడగడా వణుకుతారు జ.చత్రి

17. ముక్కు మీద కెక్కు ముందర చెవుల నొప నొక్కు జారిందంటేపుటుక్కు జ.అద్దాలు

18 కటకట రాముల కడుపులో పుడితేఏమైపోయావ్ పుడతివు ఏం సుఖపడితేవి ఆడదాని తో ఆడుకుంటేపోయి అఖిల పడితిని జ.పిడక

19. దాని మొదలు చెరకు మొదలు, దాని ఆకు తామరాకు, దాని పూత మెడిపూత దాని కాతా గాజి కథ జ.ఆముదం చెట్టు

20. కట్లగట్టి అధిట్లశాస్త్రిరొట్లరుబ్బురైకితాగాలి రోసనికివస్తి జ.సున్నం

21. ఆకాశము తిరిగిపక్షికాదు తోక కలిగియుండు మేక కాదు త్రాడు కలిగిఉండు తలపు యుద్ధకాదు జ.గాలిపటం 22. పేయ కనులు ఉండు ఇంద్రుడు కాదు కాలు నాలుగు ఉండు పశువు కాదు నరుడు పటుకుంటేనడప గలదు జ.మంచం

23. కోమల రెండు ఉండు కొడేపశమ్రు ు కాదు కటిపట్లు ఉండు కడలకండ్డు నిల మేత అడగదు మేఘునికిఆశించు జ.చెరువు

24. పపంచంల ్ర ో అధిక బరువు మోసేపనీర ఏది జ.స్కూల్ పిలలు

25. తల్లిదండ్రులు తన జీవితంలో ఎక్కువ భాగం దేనికిఖర్చు పెడతారు జ.స్కూల్ ఫీస్

26. గుప్పెడు పిట్టదాని పొట్టతీపి జ.బురే

27. సంతల నీ తిరుగుతాడు సమానంగా పంచుతాడు ఏమిటది జ.త్రాసు తరాజ.

28. అందరినీ పైకితీసుకెళ్ళి తను మాతం్రపైకివెళ్లలేదు ఏమిటది జ.నిచ్చెన

29. ముక్కుకిముత్యం కట్టుకుని తోకతో నీళ్ళు తాగుతుందిఏంటది జ.దీపం

30. అరచేతిలో అద్దం ఆరు నెలల యుద్ధం జ.గోరింటాకు

Note; 1, ఇలాంటివి విద్యార్థినిలతో స్వయంగా రాయించండి.

## అవగాహన – ప్రతి స్పందన

●"అవగాహన –ప్రతి స్పందన" సామర్థ్యంలో వినడం, చదవడం, మాట్లాడడం, రాయడం అనేసామర్థ్యాలు ఉంటాయి.

● పరిచిత, అపరిచిత పద్య, గద్యాల గురించి తెలుసుకుంటారు/పతీరస్పందిస్తారు.

● ఇచ్చిన అంశం లోని కీలక పదాలకు అర్థాలను వివరించగలుగుతారు.

●ఒక అంశం గురించినచ్చిన/నచ్చని అంశాల గురించి వివరించగలుగుతారు

● చదివిన పాఠం/అంశం ద్వారా కలిగిన అనుభూతులను వివరించగలుగుతారు.

● పశ్నలకు జవాబులు రాయగలుగుతారు.

**పశ్నల రకాలు:**

1. ఒక పదం/ఒక వాక్యంలో సమాధానం రాయడం.
2. పశ్నలు తయారుచేయడం.
3. బహుళైచ్ఛిక పశ్నలు
4. ఖాళీలు పూరించడం.
5. తప్పొప్పులను గుర్తించడం.

6. పత్రిక పదార్థం, భావం గుర్తించి రాయడం.
7. అంశానికిసంబంధించిన శీర్షికను పెట్టగలగాలి.
8. సమాచార పట్టికను తయారు చేయాలి.
9. పాఠం ఆధారం/ఇచ్చిన అంశం ఆధారంగా జవాబులను సొంత మాటల్లో రాయగలగాలి.

**1.ఈ క్రింది పద్యాన్ని పరచిత చదివి భావాన్ని తెల్పగలగాలి.**

గంగిగోవు పాలు గరిటడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తి కలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినుర వేమ!

కనకపు సింహాసనమున
**శునకము గూర్చుండబెట్టి శుభ లగ్నమునన్**
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ

**2.కింది కవిత పంక్తులు చదవండి భావం రాయండి.**

మన పిల్లలను చంపి మనల బంధించిన
మానవాధములను మండలాధీశులను
మరచిపోకుండా గుర్తుంచుకోవాలి
కాలంబు రాగానే కాటేసి తీరాలె

3.ఈ క్రిందిఅపరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి

a. కొడుకుల్పుట్టరటంచునేడ్తురవివేకుల్జీవన భ్రాంతులై
కొడుకుల్పుట్టారెకౌరవేంద్రునకనేకుల్వారిచే నేగతుల్
పడసెన్? పుత్రులు లేని యాశుకునకున్వాటిల్లోనేదుర్గతుల్
చెడునేమోక్షపధంబపుత్రునకుశ్రీకాళహస్తీశ్వర!

ప్రశ్నలు

1. అవివేకులు
2. కౌరవేంద్ర డు ఎవరు?
3. మోక్ష పదం ఎలా సాధించవచ్చు?
4. శ్రీ అంటే?
5. శతక లక్షణం కానిది?

4.ఈ క్రింది అ పరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి

కందుకము వోలె సుజనుడు
క్రింద నిలబడి మగుడ మీదికి న్నెగయుజుమి!
మృత్పిపిండము వలె
గ్రిందంబడియడగియుండ గ్రూపణత్వమునన్

అభ్యాసం

I. కింద పడ్డ పైకి లేచేది.?
II. అపజయం పాలైన తిరిగి ఏమి సాధిస్తారు?
III. మందుడు అంటే?
IV. బంతితో పోల్చబడింది వాడు?
V. మట్టిముద్ద అనే పదానికి సమానమైన పదం?

**5.కింది గద్యాన్ని చదవండి**

క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాధికారం చేపట్టిన నిరంతరం యుద్ధాల్లో నిమగ్నమైన పరిపాలన నిర్వహణలో మంచి సమర్ధురాలు గా పేరొందింది. స్త్రీలు రాజ్యాధికారం చేపట్టడం అరుదైన ఆ కాలంలో రుద్రమాంబ తన తండ్రి తనపై ఉంచిన

నమ్మకాన్ని వమ్ము చేయకుండా వీరనారిగా చరిత్రలో నిలిచింది చూడు. స్త్రీ అయినప్పటికీ పురుషుల విషయంలో పురుషుల కంటే మిన్నగా రాజ్యాన్ని పరిపాలించి సాహస వంతమైన జీవితాన్ని గడిపింది. గ్రామాలను దానం చేసే వాటి మీద ఆదాయంతో విద్యార్థులకు పాఠశాలలు ఉచిత వసతి గృహాలు నెలకొల్పింది ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసింది ఒక విద్యాపీఠం స్థాపించి అందులో వేదాలను సాహిత్యాన్ని ఆగమ వ్యాఖ్యానాలను బోధింప జేసేది పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామాల్లో కరణాలను నియమించి వారికి వస్తు వాహనాల ను బోధింప చేసేది. పాఠశాలలో మార్కోపోలో అనే విదేశీ యాత్రికుడు ఈమె పరిపాలనాదక్షతతో సాహిత్య సేవ శిల్పకళలో మహాదేశ్వర్యం గురించి ప్రశంసిస్తూ తన డైరీలో రాసుకున్నాడు అది రుద్రమదేవి యొక్క ఘనత.

**అభ్యాసం**

a. రుద్రమాంబ పై ఆమె తండ్రి ఉంచిన నమ్మకమేమిటి?
b. రుద్రమాంబ చేసిన సత్కార్యాలు ఏవి?
c. మార్కోపోలో ఏఏ అంశాల్లో రుద్రమదేవిని పొగిడాడు?
d. రుద్రమదేవి సమర్థత ఏమిటి,
e. ఈ గద్యం ద్వారా రుద్రమదేవి వ్యక్తిత్వాన్ని ఒక వాక్యం లో రాయండి.

**6.ఈ క్రింది పేర చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి.**

పల్లె సీమకు పట్టుకొమ్మ లాగా మారుమూల గిరిజన గ్రామమైన కొండాపూర్ ఆదర్శంగా నిలిచింది. వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి మండలానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండాపూర్ చుట్టూ దట్టమైన అడవి గ్రామం. ఇక్కడ 1945లో ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పడింది. 2007 డిసెంబర్ 5న సర్పంచ్ వాసం కన్నయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభ లో గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధికి ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు లోడ్ ఈ సంస్థ సహకారంతో గ్రామస్తులు శ్రమదానం తో మేడి వాగుపై పక్కా రోడ్డు నిర్మించాయి అధికారుల సహకారంతో మద్యపాన నిషేధం అమలులో ఉన్నది 100% అక్షరాస్యత సాధించారు గ్రామ జనాభా ఏర్పాటు చేసుకున్నారు గ్రామంలో బాల కార్మికులు లేకుండా చేశారు. పిల్లలందరినీ బళ్ళలో చేర్చారు గిరిజనులు సాధించిన ఈ అభివృద్ధిని చూసి అంతర్జాతీయ గూగుల్ ఆరోగ్య సంస్థ ఈ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పురస్కారాలకు ఎంపిక చేసింది.

అభ్యాసం

1. కొండాపూర్ ఎక్కడ ఉన్నది.?
2. గ్రామపంచాయతీ ఎప్పుడు ఏర్పడింది?
3. గ్రామ సర్పంచ్ ఎవరు?
4. పక్క రోడ్డు ఎవరి సహకారంతో ఎవరు నిర్మించారు.?
5. గ్రామ ప్రజలు సాధించిన విజయాలు ఏవి?
6. ఈ పేరా కు శీర్షిక ఏం పెట్టవచ్చు? ఎందుకు?

7.ఈ కింది వచన కవిత ను చదవండి

నా జ్ఞాపకాలు గూడుకట్టుకున్న మమతల ముల్లె
మలిన మెరుగని  మట్టి మనుషుల ఎలా  నా పల్లె
చుట్టూ బాంధవ్యాల పాతాళ గరిగె నా పల్లె
అనుబంధాల పెరుగు గురిగి నా పల్లె
తనువంత తంగేడు పూలు సేర్చుకున్న బతుకమ్మ
కాపు రాజయ్య గీతాల్లో బోనాల ఎత్తిన పల్లె పడతి బొమ్మ
అసొయ్ దూలాల పీరీల పండుగ
అలాయి బలాయి దసరా పండుగ
ఆటలు అల్లిబిల్లి జూలా నా పల్లె!
నా పల్లె లో మా ఇల్లు
ఊరంతటికీ ఆనందాన్ని పంచి లోగిళ్ళు!

కవిత చదివారు కదా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి

1.. కవితలోని ప్రాస పదాలను గుర్తించి రాయండి?
2.కవితలు కవి ఏ పండుగలు ప్రస్తావించాడు?
3.మనుషుల నడుమ బాంధవ్యాలను కవి పేటితో పోల్చాడు?

4. కవిత శీర్షిక  పెట్టండి ఎందుకు ?ఆ శీర్షిక పెట్టారు వివరించండి?

**8.ఈ క్రిందిపేర ను చదవండి –క్రింది మాటలకు ఒక వాక్యంలో వివరణ వ్రాయండి.**

ఎన్ని ఉన్నా సంతానం లేదన్న చింతదశరథుని కుంగదీసింది. సంతాన ప్రాప్తి కోసం అశ్వమేధ యాగం చేయాలన్న ఆలోచన కలిగింది.వెంటనే పురోహితులు, గురువులతో సమావేశమయ్యారు. మనసులోని మాట చెప్పాడు. వారు తథాస్తు అన్నారు. సరయు నదికి ఉత్తర తీరంలొ యజ్ఞవేదిక సిద్ధమైంది. మంత్రి, సారథి అయిన సుమంత్రుడుఈ యాగానికి  ఋష్యశృంగ మహర్షినిఆహ్వానిస్తే ఫలవంతం అవుతుందని సూచించాడు. ఋష్యశృంగుడు విభాండక మహర్షి కుమారుడు.నిష్ఠా గరిష్టుడు. అతడు ఎక్కడ ఉంటే అక్కడ వానలు బాగా కురుస్తాయి. దశరథుని ఆజ్ఞమేరకుఋష్యశృంగుని సగౌరవంగా తోడ్కొని వచ్చారు. మూడు రోజులపాటు అశ్వమేధయాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అభ్యాసం

.

1. కుంగదీసింది..............
2. తథాస్తు అన్నారు.........
3. నిష్ఠా గరిష్టుడు.........
4. సగౌరవంగా తోడ్కొని వచ్చారు............
5. శాస్త్రోక్తంగా నిర్వహించారు...........

సమాధానాలు.

1. కుంగదీసింది: అంటే,నీరసింప చేసింది అని భావము.అనగాఅణగి పోయాడు అని భావము.
2. తథాస్తు అన్నారు : అంటే" అలాగే కానీయండి"అని అర్థం.అందుకు అంగీకరించారని భావం.
3. నిష్ఠా గరిష్టుడు: 'నిష్ఠ ' అంటే ధర్మము మొదలైన వాని యందు నమ్మకము కలిగి ఉండడం. అటువంటి నిష్ఠ కలవారిలో గొప్పవాడు అని భావం
4. సగౌరవంగా తోడ్కొని వచ్చారు: అంటే గౌరవంగా వెంటబెట్టుకుని తీసుకొని వచ్చారు అని భావము.
5. శాస్త్రోక్తంగా నిర్వహించారు : శాస్త్రంలో చెప్పిన విధంగా చక్కగా జరిపించారు అని భావము.

**9.కింది పేరా చదవండి.దిగువనున్న మాటలకు ఒక వాక్యంలో వివరణను రాయండి.**

అక్కడి నుండి సీతా మందిరానికి వెళ్ళాడు శ్రీరాముడు. తన వనవాస విషయం చెప్పాడు. అయోధ్యలో ఎలా మసలుకోవాలో సీతకు తెలిపాడు. కానీ సీత రాముడి వెంట వనవాసానికి వెళ్ళిన డానికి నిశ్చయించుకుంది. ఆ మాటే శ్రీరామునితో చెప్పింది. " మీరు లేకుండా స్వర్గసుఖాలు లభించిన ఇష్టపడను. అతని అనుసరించడమే సతికి ధర్మం, సుఖ ప్రదం, శుభప్రదం " అని తెలిపింది. శ్రీ రాముడు అంగీకరించక తప్పలేదు. తను కూడా వెంట తీసుకెళ్ళమని లక్ష్మణుడు శ్రీరాముణ్ణిప్రాధేయపడ్డాడు. శ్రీ రాముని సేవా భాగ్యం ముందు త్రిలోకాధిపత్యం కూడా చిన్న దేనని,సకలోపచారాలుచేసే అవకాశం తనకిమ్మని అభివర్ణించాడు. సరేనన్నాడు శ్రీరాముడు.

అభ్యాసం

1. మసలు కోవడం
2. సుఖ ప్రదం, శుభప్రదం
3. త్రిలోకాధిపత్యం
4. ప్రాధేయపడ్డాడు
5. వనవాసం

**10.క్రింది గద్యము చదివి, అర్థవంతమైన ఐదు ప్రశ్నలు రూపొందించండి.**

" మన ఆంధ్రదేశంలో గుంటూరు జిల్లాలో, నరసరావుపేట కు ఏడు మైళ్ళ దూరంలో " కోటప్పకొండ " ఉంది. ఆ కొండమీద ఆరు వందల అడుగుల ఎత్తున కోటేశ్వర స్వామి గుడి ఉంది. పూర్వ కు శాసన ఆధారాలను బట్టి క్రీస్తుశకం పదకొండవ శతాబ్దానికేఈ గుడి ఉందని తెలుస్తోంది. ఈ కొండ ఎత్తు1587 ఈ కొండ చుట్టూ రాళ్ల మధ్యలో చిన్న చిన్న నీటి గుంటలు ఉన్నాయి. వీనిని"దొనలు "అంటారు. ఈ కొండ మధ్యలో "పాపనాశనంఅనే తీర్థం ఉంది. ఇది శివుడు త్రిశూలం తో కొడితే ఏర్పడింది. దీనిలో స్నానం చేస్తే పాపాలు పోతాయని నమ్మకం.

అభ్యాసం

:........................

**11.ఈ క్రింది గద్య భాగాన్ని చదవండి. కింద ఇచ్చిన ఐదు వాక్యాలలో ని తప్పొప్పులనుగుర్తించి బ్రాకెట్లో రాయండి.**

అంతరించిపోతున్నతెలుగు భాషా సంస్కృతులకు పునరుజ్జీవనం కల్పించుటకై రంగంలోకి దిగిన కందుకూరి పూర్తి సంస్కరణ దృక్పథం తో పని చేశారు. ఒకే రంగాన్ని ఎంచుకోకుండా, సంఘంలో అపసవ్యంగా సాగుతున్న పలు అంశాల వైపు దృష్టిని సారించడం ఆయన, ప్రధానంగా స్త్రీల అభ్యున్నతిని కాంక్షించినమహా మనిషిగా వాళ్ళ చైతన్యం కోసం అనేక రచనలు చేశారు. చంద్రమతి చరిత్ర, సత్యవతి చరిత్ర వంటివి అందులో కొన్ని. వారి బ్రహ్మ వివాహం నాటకం, పెద్దయ్య గారి పెళ్లి పేరుతో, వ్యవహార ధర్మబోధిని, లీడర్ నాటకం పేరుతోనూప్రసిద్ధిపొందాయి.

అభ్యాసం

1. కందుకూరి పూర్తిపేరు వీరేశలింగం పంతులు. (  )
2. చంద్రమతి చరిత్ర కందుకూరి రాసిన గొప్ప నాటకం. (  )
3. సంఘంలోని సవ్యమైన అంశాలపై దృష్టి సారించారు ఆయన. (  )
4. కందుకూరి గొప్ప సంఘ సంస్కర్త. (  )
5. తెలుగు భాష సంస్కృతులను పునర్జీవింప చేశారు కందుకూరి. (  )

**12. ఈ క్రింది పద్యాన్ని చదివిబహుళైచ్ఛిక ప్రశ్నలకుసమాధానాలు రాయండి.**

1.తలనుండువిషము ఫణికిని
వెలయంగాతోకనుండువృశ్చికమునకున్
తల తోక యనకయుండును
ఖలునకునిలువెల్ల విషముగదరా సుమతీ!

**అభ్యాసం**

1. పాముకు విషం ఎక్కడ ఉంటుంది.? (  )

    a) తల b) తోక c) నిలువెల్లా d) మెడ

2. తోక లో విషయం దేనికి ఉంటుంది.? (  )

a) పాము b) వృశ్చికం c)ఖలుడు d) గజం

3. వృశ్చికంఅంటే అర్థం ఏమిటి? (  )

a) పాము b) తేలు c)ఖలుడు d) సుమతి

4. నిలువెల్లా విషం దేనికి ఉంటుంది.?(  )

a) పాము b)వృశ్చికం c)ఖలుడుd)మొసలి

5. శతకం మకుటం తెలపండి.? (  )

a) వేమన b) సుమతీ c) కుమారా d) భాస్కరా

2.కనక పర్వతమున కాపురంబుండిన
నమర విభుని కైనా నాన నోదు
కనక కుడుములు కర్ణునర్దింపడా
విశ్వదాభిరామ! వినురవేమ!

అభ్యాసం:

1.అమరులు అనగా. (.  )

అ.మరణించిన వారు ఆ.మరణం లేని వారు

ఇ.మరులు కలిగించేవారు ఈ.మరణించేవారు

2.కనుక పర్వతం మీద కాపురం ఉన్నది (.  )

ఆ. శివుడు ఆ. కుబేరుడు ఇ. ఇంద్రుడు ఈ. విష్ణువు

3.విభుడు అనగా. (.  )

అ. ఆధిపత్యం కలిగిన వాడు ఆ. పరిపాలించేవాడు ఇ. భర్త ఈ. పైవన్నీ

4.కనక కుండలములు ఎవరు అర్థించారు.(.  )

అ. ఇంద్రుడు ఆ. అర్జునుడు ఆ. కర్ణుడు ఈ. దుర్యోధనుడు

5.పై పద్యం నాకు సరైన శీర్షిక పెట్టండి

## స్వీయ రచన(సృజనాత్మకత) ద్వారా సాధించాల్సిన అంశాలు

సృజనాత్మకత(స్వీయరచన) ద్వారా సాధించాల్సిన ఫలితాలు

- ప్రక్రియలను ఒక దాన్ని మరొక రూపంలోకి మార్చడం.
- ఉదాహరణ.. కథను సంభాషణగా గేయంగా, విరామ చిహ్నాలను ఉపయోగిస్తూ అర్థవంతంగా క్రమ పద్ధతిలో రాయడం.
- కరపత్రాలు నివేదికలు సూక్తులు ఆహ్వాన పత్రికలు రాయగలగాలి
- భాషా సంఘం లో సభ్యులుగా చేరి ,పాఠశాల పత్రిక మ్యాగజైన్ రూపకల్పనలో భాగస్వాములు కావడం,
- సాహితీ సమావేశాలు నిర్వహించడంఇతర భాషలకు చెందిన కథలు, పాటలు, గేయాలు వివిధ ప్రక్రియలకు చెందిన ఇతి వృత్తాలను ప్రశంసించడం బహుభాషా తత్వాన్ని గుర్తించి అభినందించడం.
- జీవిత విశేషాలు వర్ణనాత్మకంగా రాయగలగాలి.
- ఇచ్చిన ప్రశ్నల కనుగుణంగా విశ్లేషణాత్మకంగా జవాబులు రాయగలగాలి స్వీయ రచన చేయగలగాలి.
- విరామ చిహ్నాల ను సమర్థవంతంగా ఉపయోగిస్తూ దోషరహితంగా క్రమపద్ధతిలో రాయగలగాలి.

**1.తెలుగుభాష గొప్పదనం గురించి మాట్లాడాలి. అయితే ఒక్క ఆంగ్ల పదం కానీ ఇతర భాషా పదాలు లేకుండ రాయగలగాలి.**

జ: దేశభాషలందు తెలుగు లెస్స అన్నాడు శ్రీకృష్ణదేవరాయలు. మన తెలుగు భాష అనేది ఇది అజంత భాష అంటే అచ్చులతో ని అంతమయ్యే భాష అన్న మాట.

అందుకనే ఎందరో గొప్ప గొప్ప కళాకారులు కవులు మన తెలుగులో ఎన్నో ప్రక్రియలను తీసుకురావడం జరిగింది. తెలుగు తేట,కన్నడ కస్తూరి,అరవమద్వానంఅన్నారు. మన తెలుగుకు ఇటలీ భాష కు ఉన్నంత ప్రాముఖ్యత ఉన్నది.

ఎంతో తపస్సు చేసుకుంటే తప్ప ఆంధ్ర భాష రాదు అని ఎంతోమంది గొప్ప కవులు పేర్కొనడం జరిగింది. అది జన్మజన్మల తపస్సు ఫలితంగా మాత్రమే లభిస్తుంది అని చెప్పడం జరిగింది. తెలుగులో కవిత్రయం కవులు శ్రీనాథ కవి పోతన అష్టదిగ్గజ కవులు ఉన్నారు

మన తెలుగు మందార మకరంద సదృశమైన భాష తేనె వంటి తెలుగు భాష మన తెలుగును మనం రక్షించుకోవాల్సిన అవసరం మనకు చాలా ఉంది తెలుగు భాషను మరువకూడదు. అమ్మ ని మరువకూడదు అమ్మ భాషని మరువకూడదు.

అభ్యాస

మీరు మరికొన్ని ఉదాహరణలు తీసుకొని విద్యార్థినులతో రాయించగలగలి.

**2.మీ ఊరు నుండి ఎవరైనా వలస వెళ్లారా? ఎందుకు వలస వెళ్ళవలసి వచ్చింది? వాళ్ళు అక్కడ ఏం చేస్తున్నారు?**

జ: మా గ్రామం నుంచి చాలా మంది యువతీ యువకులు వలస వెళ్లడం జరిగింది కారణము మా గ్రామంలో వారికి సరైనటువంటి ఉపాధి సౌకర్యాలు లేకపోవడం వైద్య సదుపాయాలు లేకపోవడం  ఎటువంటి విద్య సౌకర్యం లేకపోవడం.అందువల్ల వాళ్ళు వలస వెళ్లడం జరిగింది. చిన్నచిన్న ఉద్యోగాల కోసం కూలి పనుల కోసం తాపీ వడ్రంగం వంటి వృత్తుల వారు సైతం నగరాలకు వలస వెళ్లారు మరి కొందరు యువకులు సినిమా పరిశ్రమలో చేరి తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుని కళాకారులుగా అభివృద్ధి చెందాలని నగరానికి వలస వెళ్లారు.కొందరు చిన్న చిన్న వ్యాపారం చేస్తూ ఉన్నారు కొందరు నగరాల్లో కూలీ పనులు చేస్తూ ఉన్నారు కొందరు బ్రాహ్మణులు గుళ్ళల్లో పూజారులుగా పూజా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అపార్ట్మెంట్ల వద్ద కాపలా దారులుగా పని చేసుకుంటున్నారు ,ఇంజనీరింగ్ చదివిన యువతీ యువకులు నగరంలో శిక్షణ పొంది చిన్న పెద్ద ఉద్యోగాలు చేసుకుంటూ జీవిస్తూ ఉన్నారు, ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రైవేట్ పరిశ్రమల్లో కార్మికులు ఉద్యోగులు గా ఉంటున్నారు.ఇలా ఇలా వలస వెళ్లిన టువంటి వాళ్ళు జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్నారు.

అభ్యాసం

మీరు మరికొన్ని ఉదాహరణలు తీసుకొని విద్యార్థినులతో రాయించగలగలి.

**3.అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది అనే అంశంపై తరగతిగదిలో చర్చించండి.**

దానం అంటే ఇతరులకు ఇవ్వడం.దానం చేస్తే పుణ్యం వస్తుందని చెబుతారు. ఈ జన్మలో దానం చేసుకుంటే తర్వాతి జన్మలో భగవంతుడు మనకు తిరిగి ఇస్తానని మన పురాణ గ్రంథాలు చెబుతున్నాయి. అయితే అన్ని దానాల కంటే అన్నదానం అనేది చాలా గొప్పది అయినటువంటి విషయం ఈమాట సత్యమైనది ఎదుటి వ్యక్తికి తృప్తి కలిగేటట్లు అన్నదానం చేస్తే వాడికి కడుపు నిండుతుంది మరింతగా పెడతానని చెప్పినా అతడు తినలేడు ఎంత కావాలో అంతవరకే తీసుకుని సంతృప్తి పడతాడు. అన్నదానం కాకుండా ఇంకా ఏ వస్తువు అయినా కూడా ఇంకా మరింతగా ఇస్తే బాగుండు అనిపిస్తుంది. తీసుకునే వాడిని సంతృప్తిపరచ లేము. అన్నదానం అయితే ఎంత కావాలో అంత వరకే తిని సంతృప్తి పడడం జరుగుతుంది. కాబట్టి మనకు అవగాహన కలుగుతుంది.

అభ్యాసం

మీరు మరికొన్ని ఉదాహరణలు తీసుకొని విద్యార్థినులతో రాయించగలగలి.

**4.మీ నేటి సమాజానికి ఎటువంటి రచయితలు అవసరం ఉందో రాయండి.**

నేడు సమాజంలో అవినీతి స్వార్థం దుర్మార్గం లంచగొండితనం పెరిగిపోయాయి అలాగే వాతావరణ కాలుష్యం బాల కార్మిక వ్యవస్థ తల్లిదండ్రులపై ఆదరణ లేకపోవడం. చట్టంలో పై ఆ గౌరవం సంప్రదాయాల నమ్మకం లేకపోవడం స్త్రీలపై దౌర్జన్యాలు పెరిగిపోవటం సంఘంలోని లోపాలను ఎత్తిచూపి సంఘాన్ని పరిష్కరించేందుకు చక్కని మార్గాన్ని ప్రబోధించే అవసరం ఉంది. సమాజంలోని లోపాలను సవరించే గల సూచనలు అందించగల రచయితలు అవసరం ఉంది సంఘసంస్కరణ సమాజహితం దేశభక్తి అనే సద్గుణాలను బోధిస్తూ రచనలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

అభ్యాసం

పై విషయాల పై అవగాహన కల్పించుటకు విద్యార్థినులతో మాట్లాడించ గలగాలి

మీరు మరికొన్ని ఉదాహరణలు తీసుకొని విద్యార్థినులతో చేయించాల

**5.పల్లె టూ లలో ఉండే ఆనందం గొప్పదనం గురించి ఇద్దరు నగరవాసులు మాట్లాడుకున్నట్టు గా సంభాషణ రాయండి.**

**ఇద్దరు నగరవాసుల మధ్య సంభాషణ.**

ఆనంద్: హలో ఆనంద్ ఈమధ్య నిదర్శనం లేదు షికార్లకురావట్లేదు.

ఆకాష్: నమస్తే ఆనంద్ పోయిన వారం మా తాత గారి ఊరు పేలూరు వెళ్ళాను అది మంచి పల్లెటూరు అక్కడ ఉన్న నాలుగు రోజులు ఎంతో హాయిగా ఉంది నాకు అక్కడ.

ఆనంద్:ఆకాష్ నువ్వు నిజం చెప్పావు పల్లెటూర్లో నివాసం అక్కడి ప్రజల ఐక్యమత్యం చూస్తే నాకు చాలా సంతోషం వేసింది మొన్నసే మా మేనమామగారి ఊరు అత్తిలి వెళ్లాను అక్కడ గ్రామం లో ప్రవహించే పంట కాలువలు కాలువ గట్లపై కొబ్బరి చెట్టు ఆ చెట్ల నుండి వచ్చే చల్లని గాలి ప్రతి ఇంట్లో ఉన్న అందమైన పూల మొక్కలు నాకు కన్నుల పండుగగా చేశాయి.

ఆకాష్:ఆనంద్ నీవు నిజం చెప్పావ్ మా తాత గారి ఊరు పేలూరు పక్కనే ఒక నది ఉంది. అది అందమైననది. ఆ నదిలో పడవ షికారు ఆ నది తీరంలో నేలపై నుండి వచ్చే చల్లని గాలి నాకు సంతోషం కలిగించాయి ఆ పల్లెటూరి ప్రజలు ఐకమత్యంతో ఒకరికొకరు సహాయ పడతారు.

ఆనంద్: నాకు కూడా నదిలో పడవ షికారు చేయాలని ఉంది ఈ సారి వెళ్ళినప్పుడు నేను కూడా అక్కడికి వెళ్తా నీకు అభ్యంతరం లేదు కదా.

ఆకాష్: లేదు లేదు చాలా సంతోషం మళ్లీ నెల నాతోపాటు నేను తీసుకుని వెళ్తాను సరే వస్తావా.?

ఆనంద్: తప్పకుండా

ఆకాష్: సరే వెళ్దాం.

**అభ్యాసం; విద్యార్థినిలతో ఇలాంటి మరికొన్ని సంబాషలను రాయించండి .**

**6.మీ విద్యాభ్యాసం జీవితంలో మీరు మర్చిపోలేని జ్ఞాపకాలను ఒక వ్యాసం గా రాయండి.**

నేను నా చిన్నతనంలో లోవిద్యాభ్యాసం చదివేటప్పుడు ఒక సంఘటన జరిగింది. మాకు ఇంగ్లీషు చెప్పేసార్ రమేష్ సార్ ఆయన అంటే అందరికీ భయమే మధ్యాహ్నం భోజనం తర్వాత ఆయన క్లాస్ ఉండేది. ఆడపిల్లలను పోరిఅనేవాడు. అబ్బాయిలను పోరడు అనేవాడు. చదువు విషయంలో లో చాలా చాలా కఠినంగా ఉండేవాడు చదువు రాకపోతేకొట్టేవాడు. నాకే కాదు చాలా మందికి ఇంగ్లీష్తెలిసేదికాదు. బొమ్మలు బొమ్మ కూడా లేక పోయేవి. నాకు చాలా భయం వేసింది ఇంగ్లీష్ అంటే. మా పాఠశాల వెనుకలో చాలా రకాలరకాల పండ్ల చెట్లు ఉండేవి. అయితే ఒకరోజు నేను మాతో పాటు మా స్నేహితులు అందరం కలిసి ఇ మా ఇంగ్లీష్ తరగతి నీ నీ ఎగ్గొట్టి ఇ ఆ పండ్ల దగ్గరికి వెళ్ళాము. ఆ విషయం తెలుసుకున్న మాస్టారు విషయాన్ని ప్రధాన ఉపాధ్యాయులు దగ్గరికి తీసుకెళ్లాడు. ఆయన నా ఇంగ్లీష్ మాస్టర్ కంటే అధికంగా శిక్షించడం జరిగింది. ఎందుకనగా ఆ ప్రాంతంలో చాలా రకాల పాములు ఉండేవి. నిజానికి మామా మాస్టర్ చేసిన నా పని మా మంచికి ఎందుకంటే అక్కడ పాముల గురించి మాకు తెలీదు ఆ విషయం నాకు తెలియక మేము అక్కడికి వెళ్లి అపాయంలో పడవోయాము. నా అదృష్టం కొద్దీ ఆ రోజు మాకు ఎవరికీ ఏమీ జరగలేదు అదే జరిగి ఉంటే ఏంటి సంగతి అని చెప్పేసి మా మాస్టారు గారు చాలా తిట్టడం జరిగింది. అదే సంగతి తర్వాత మా ఇంగ్లీష్ మాస్టారు మమ్మల్ని అందరినీ కూర్చోబెట్టుకొని ఎందుకు వెళ్లారు అటువైపుఅని చెప్పేసి అడిగి తో నేను చెప్పిన విషయం మాస్టారుగారు విని తర్వాతి రోజు నుంచి మమ్మల్ని చాలా బాగా చూసుకోవడం జరిగింది ఆయన మీద మాకు గౌరవం కలిగింది

**అభ్యాసం**

- మేము చెప్పిన విషయం ఏమిటో మీరుచెప్పగలరా?
- మా ఇంగ్లీష్ మాస్టారు మేము చేసిన పనికి పెద మాస్టారు దగ్గరకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది అనుకుంటున్నారా మీ అభిప్రాయం తెలపండి.
- మేము ప్రతి రోజు అలా తరగతి గదిని వదిలేసి వెళ్ళడంమంచిదా చెప్పండి.

పై వ్యాసం ఆధారంగా మీరు కూడా మీ జీవితంలో జరిగిన ఒక ముఖ్యమైన అంశం గురించి సృజనాత్మకంగా వివరించండి.

**7..తెలంగాణ తల్లి గొప్పతనాన్ని వివరిస్తూ ఉన్నట్లుగా ఏకపాత్రాభినయం రాసి ప్రదర్శించండి లేదా ఆత్మ కథ రాయండి**

ఓనా పిల్లల్లారా! నేను తెలంగాణను. మీ తల్లిని మీరు ప్రభవించిన గడ్డను నా వైభవం మీ అందరికీ తెలిసేటట్లు నా ఘనతను మీకు వివరిస్తాను. కాకతీయుల కదన రంగం తెలంగాణ. ఆనాటి వీరుల పరాక్రమాన్ని ఎంతని వర్ణించగలను. ఆ వీరుల వారసత్వం అందిపుచ్చుకున్న తర్వాతి తరాలు వారు స్వతంత్రం కోసం పోరాడారు. నిజాం కాలం నాడు నిజాము ని తరిమికొట్టారు .ఈ కాలంలో త్యాగాలు చేసి స్వతంత్ర రాష్ట్రం సాధించుకున్నారు. కలలకుమూలస్తంభంనేను. నా సంతానం ఎన్నో అద్భుతాలను సృష్టించారు. పోతన దాశరథి సినారె వంటివారు గొప్ప కవిత్వం నా నేలలో పండించారు.

; కాకతీయ శిల్పం; చార్మినార్ వంటి అపురూప కట్టడాలతో విలసిల్లు తున్నాను. భద్రాద్రి యాదాద్రి మెదక్ చర్చి ఎన్నో ప్రాచీన దర్గాలతోసర్వమతసమానత్వాన్ని చాటు తున్నాను. అన్ని సంస్కృతులకు సంగమమైన భాగ్యనగరం భారతదేశంలోని గొప్ప నగరాలలో ఒకటి. ఆ నగరమే తలమానికం. ఎందరో గాయకులు పాటలు పాడి ఉర్రూతలూగించారు. నాట్య కళావంతులు నాట్యంచేయించారు. రామదాస్ ఆది భక్త అగ్రగణ్యులు వాగ్గేయకారులు గా వెలుగొందారు. గోల్కొండ కోట మన ఘన చరిత్రకు తార్కాణం. నా సంతానం చూపిన త్యాగనిరతి వారి బలిదానం చరిత్రను తట్టిలేపింది. యావద్భారత నీ కదిలించింది. గోదావరి కృష్ణ వంటి గంగా ప్రవాహాలు నా ఒడిలో ప్రవహిస్తూ అవి ప్రవహించిన మేరాసస్యశ్యామలంచేస్తున్నాయి. ప్రేమ గుణం రక్తంలో ప్రవహించిన నా తెలంగాణ ముద్దుబిడ్డ లు ప్రేమమూర్తులుసహనశీలురు.

వీర వరులకు విప్లవ యోధులకు కలలకు ఘన సంస్కృతికి అపురూప నిర్మాణాలకు పుణ్యక్షేత్రాలకు తీర్థాలకు నిలయమైన ఈ ఘనతను నా సంతానంగా మీరు కాపాడండి. మన చరిత్రను కీర్తించండి.ప్రగతి కాముకులు భాగ్యనగరం విశ్వనగరంగా మన రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కండి.మీకు విజయోస్తు.

**అభ్యాసం; విద్యార్థినిలతో ఇలాంటి మరికొన్ని ప్రక్రియలను రాయించండి .**

**8.వరంగల్లో తెలంగాణ వీరుల సంస్మరణ సభ జరిగింది దాని గురించి ఒక నివేదిక తయారు చేయండి.**

**నివేదిక**

తెలంగాణ రాష్ట్రంలోని మహా నగరాల్లో ఒకటైన వరంగల్ పట్టణంలో. -------------న మధ్యాహ్నం రెండు గంటలకు తెలంగాణ వీరుల సంస్మరణ సభ జరిగింది.

జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమైంది వక్తులందరూ తెలంగాణ వీరుల పోరాటాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. వారు అనుభవించిన బాధలు వివరించారు. సభలో పాల్గొన్న వారంతా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. వీరుల కుటుంబాల వారిని సత్కరించి మన భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. పాటలు నృత్యాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చాలా బాగున్నాయి .చక్కని పాటతో సభ ముగిసింది.

**అభ్యాసం: ఇలాంటివి మరికొన్ని నివేదికలు సృజనాత్మకంగారాయించండి**

**9.పల్లె సౌందర్యాన్ని వర్ణిస్తూ పది పంక్తుల వచన కవితను రాయండి?**

పచ్చని చెట్లతో పంట పొలాలతో వెలుగొందే మా పల్లె
చక్కని నీటితో చల్లని గాలితో విలసిల్లే మా పల్లె.
పాడిపంటలతో పర్సన్ తోవెలుగొందే మా పల్లె
కలకలలాడుతూ విలసిల్లే మా పల్లె
ఆప్యాయత అనురాగాల మా పల్లి

**మా గ్రామం కవిత**

మా గ్రామం అందిస్తుంది కలుషితం కాని గ్రాసం
మా గ్రామం అందిస్తోంది మంచి మనసుల సహవాసం
మా గ్రామం కలిగిస్తుంది పక్షుల జంతువులకు నివాసం
మా గ్రామం నేర్పిస్తుంది ఎక్కడ తలవంచని పౌరుషం
మా గ్రామం పాడిపంటలకు ఆలవాలం
చిరునవ్వుకు చిరునామా మా గ్రామం రండి రండి.

**అభ్యాసం: ఇలాంటి వచన కవితలు విద్యార్థులతో సృజనాత్మకంగా రాయించండి.**

**10.మన పరిసరాల పరిశుభ్రత కోసం అందరూ కృషి చేయాలని తెలిపేటట్లు కరపత్రం రాసి ప్రదర్శించండి.**

**పరిశుభ్రత గురించి కరపత్రం**

"ఆరోగ్యమే మహాభాగ్యం". అని మన పెద్దలు ఏనాడో చెప్పారు. స్వచ్ఛ భారత్ ను ఒక మహా ఉద్యమంగా మన ప్రధాని మోదీ దేశమంతా ప్రచారం సాగిస్తున్నారు. మనం మన ఇంటిని శుభ్రం చేసుకోవాలి దానితోపాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి లేకపోతే సూక్ష్మజీవులు పెరిగి అంటురోగాలు వస్తాయి మన ఇంటిలోని చెత్తను వీధిలో పారేయడం మంచిపని కాదు చెత్త చెత్తకుండీలలో వేయాలి. అలాగే మన దగ్గర లోని నీటి వసతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మన గ్రామాలలోని నగరాలలోని చెరువులు నదుల్లో కాలువలో పశువులను కడిగి నీటిలో మలమూత్ర విసర్జన చేయడం మంచిది కాదు.

అందువల్ల పదిమంది తాగే నీరు కలుషితమవుతుంది రోగాలు ప్రబలి పోతాయి నదుల తీరాలలో చెరువు గట్లపై వేయరాదు. సాధ్యమైనంత వరకూ ఖాళీ స్థలాల్లో మొక్కలను పెంచితే మంచి గాలి వస్తుంది. వాతావరణ కాలుష్యం తగ్గుతుంది ఎవరి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన పల్లె మన నగరం క్రమంగా మన దేశం పరిశుభ్రంగా అందాల బృందావనం గా తయారవుతుంది. దేశం ఆరోగ్య సీమగా మారుతుంది పరిసరాల పరిశుభ్రతకు మనమందరం దీక్ష కంకణం కట్టుకుందాం.

## అక్షరాస్యత అభివృద్ధి

దేశం అభివృద్ధి చెందాలంటే అక్షరాస్యత శాతం పెరగాలన్న గాంధీజీ మాటలను వేదవాక్కు భావిద్దాం నిరక్షరాస్యత నిర్మూలన మన కర్తవ్యం. ప్రజలను విజ్ఞానవంతులు అను చేద్దాం మన దేశ సౌభాగ్యం పెంచుదాం వేలిముద్రలు జాతికి అవమానం అభివృద్ధి నిరోధకం మోసం చేసే వారికి వరం అమాయకత్వానికి ఆలవాలం అందుకే రండి నిరక్షరాస్యత నిర్మూలిద్దాం అక్షర జ్ఞానం పెంచుదాం దేశ అభివృద్ధిలో పాలు పంచుకుందాం.

**అభ్యాసం: ఇలాంటి కొన్ని కరపత్రాలను విద్యార్థులతో చేయించండి.**

### 11.పల్లెను వదల వద్దని కొన్ని నినాదాలు రాయండి

- **నినాదాలు**

మన పల్లె తల్లి -బంగారు కల్పవల్లి.
అన్నం పెట్టే అమ్మ నువ్వు- చల్లగా చూసే పల్లెనువిడువకు.
అమ్మ ఒడిలో హాయ్- పల్లె ఒడిలో ఉంటవోయి.
పచ్చని పల్లెలు ప్రగతికి మెట్లు-అవి ని ప్రగతికి రూట్లు.
పల్లె రమ్మంటుంది- ఇక్కడే సుఖం ఉంటుంది.
పల్లెనువదలకు-తల్లిని మరువకు.
రక్తదానం చేయండి -ప్రాణాలు కాపాడండికాపాడండి
అవయవ దానం ప్రోత్సహించండి -మరణం తర్వాత జీవించండి
విద్య దానం చేయండి- వివేకం పెంచండి
అన్నదానం చేయండి- జన్మను ధన్యం చేసుకోండి

- **సూక్తులు**

భయపడకు నేస్తం.ఉంటుంది ఆదుకునే హస్తం
సమస్యల వల్ల కష్టాలు రావు
ప్రతి సమస్యను కాలం పరిష్కరిస్తుంది.

కష్టాలు ఉంటాయి అనుకుంటే సమస్యలు పెరుగుతాయి
సమస్యలు లేని జీవితం పందిరి లేని పాదువంటిది.
సమస్యలు మనుషులకు కాక మానులకొస్తాయా?
ప్రయత్నిస్తే పరమాత్మ అయిన కనిపిస్తాడు.
ధైర్యమే విజయం.
రక్తదానం చేస్తేప్రాణదానం చేసిన పుణ్యం వస్తుంది.
అవయవ దానం చేసిన వారు అమరుల తో సమానం.
విద్యా దానం తో భావితరాలకు వెలుగు వేయవచ్చు.
దానాన్ని మించిన త్యాగం లేదు.
మానధనులు కంటేత్యాగధనులు మిన్న.

**అభ్యాసం; విద్యార్థినిలతో ఇలాంటి మరికొన్ని సూక్తులను రాయించండి .**

12..ఏదైనా ఒక పద్యభావం ఆధారంగా నీతి కథ రాసి ప్రదర్శించండి.

ఊరిలో రామారావు గారు అనే మంచి కవి పండితుడు ఉండేవాడు రామారావు గారు ఉపాధ్యాయులు కావడానికి తగిన చదువు చదివి పరీక్షలు పాస్ అయ్యాడు. అతడు సన్మాన పత్రాలు ఎంతో చక్కగా రాస్తాడు కానీ అతనికి ఉద్యోగం రాలేదు రామారావు గారికి ఎవరు చెప్పారు స్థానిక ఎమ్మెల్యే కోటిరెడ్డి ఆశ్రయించమని రామారావు గారు కోటిరెడ్డి ని ఆశ్రయించారు రెడ్డి గారు రామారావు గారికి ఉద్యోగం చేస్తానని మాట ఇచ్చాడు. రామారావు గారినికోటిరెడ్డి గారు బాగా ఉపయోగించుకున్నారు రామారావు గారికి మీటింగ్లలో కోటిరెడ్డిగారిని పొగడము ఆయన పై పద్యాలు వ్రాయడం నిత్యకృత్యం తప్పనిసరి అయ్యాయి రామారావు గారి కుటుంబ పరిస్థితులు మరింతగా క్షీణించాయి. రామారావు గారికి ఇంతలో ఎవరో చెప్పారు బాగా చదువుకున్నావు కదా గుడిలో భారత భాగవతాలు పురాణం చెప్పవచ్చు కదా భక్తులు ఏదో ఒకటి ఇస్తారు కదా అని రామారావు గారు దేవుని నమ్ముకున్నారు క్రమంగా ఆయన పురాణానికి ప్రజలు ఎక్కువగా వచ్చేవారు రామారావు గారికి జీవితం ఇప్పుడు హాయిగా నడుస్తుంది అప్పుడు ఎవరు అన్నారు రామారావుగారితో పదవుల్లో ఉన్న వారిని ఆశ్రయించడం కన్నా దైవం పాదాలు పెట్టుకోవడం మంచిది అని పుణ్యం పురుషార్థం రెండు కలిసి వచ్చాయి రామారావు గారికి.

**అభ్యాసం; విద్యార్థినిలతో ఇలాంటి మరికొన్ని నీతికథలను రాయించండి .**

**13.మీ పాఠశాలలకు ఒక కవి ఎవరైనా వస్తే వారిని ఇంటర్వ్యూ చేయడానికి ఎటువంటి ప్రశ్నలు వేస్తారు రాయండి.**

1. నమస్కారం ముందుగా మీరు ఎటువంటి వస్తువుని తీసుకుని రచనలు చేయడం జరిగింది?.
2. మీరు మొట్టమొదటిసారి రాసిన సినిమా పాటలు/మాటలుచెప్పండి.
3. మీరు తెలుగు పద్యాలు రాస్తారా?
4. ప్రాచీన కవులలో మీరు ఇష్టపడే కవి ఎవరు?
5. గద్య రచనకష్టమా?పద్యరచన కష్టమా?
6. తెలుగు సాహిత్యంలో వివిధ రకాల ప్రక్రియలు ఉంటాయి కదా! మీకు నచ్చిన ఒక ప్రక్రియ ఏమిటి?
7. మీరు చేసిన పరిశోధన గ్రంథాలు తెలపండి?
8. ప్రాచీన సాహిత్యానికి ఆధునిక సాహిత్యానికి మధ్య తేడాను చెప్పండి?
9. ఆధునిక సాహిత్యంలో సంగీతం లో చాలా మార్పులు వచ్చాయి దానికి అనుగుణంగా మీరు ఎటువంటి పాటలు రాయడం జరిగింది.

అభ్యాసం;. మరికొన్ని ఇంటర్వ్యూలు రాయండి.

**14.ఏదైనా ఒక చారిత్రక సాంస్కృతిక కట్టడవిశేషాలతో ఒక వ్యాసం రాయండి.**

**దేవరకొండ దుర్గం**

దేవరకొండ కోటను అక్కడి ప్రజలు దేవరకొండ ఖిల్లా అనిఅంటారు. దేవరకొండ కోటను ఒకప్పుడు వెలమ రాజులు పరిపాలించేవారు. దేవరకొండ కోట చూడడానికి చాలా ఎత్తుగా ఉంటుంది అది. ఇది మూడు కొండలను కలిపి కట్టిన అటువంటి కోట. కోట కింది భాగం నుంచి నిర్మాణం చాలా చక్కగా ఉంటుంది. కోట మీద కి వెళ్లడానికి దాదాపు వెయ్యి మెట్లువరకు ఉంటాయి.
ప్రస్తుతం పుస్తకాల అట్ట వేసే పూర్ణకుంభంగుర్తును ఈ కోట నుంచి తీసుకోవడం జరిగింది. ఈ కోట నిర్మాణము దాదాపు మూడు కిలోమీటర్ల నుంచి చూసినా కూడా అ కోట చాలా చక్కగా కనిపిస్తూ ఉంటుంది. ఈ కోటపైన ఒకప్పుడు ఎంతో చక్కటి భవనాలు ఉండేవి. ఇక్కడ కోనేరు మంచినీరు బావి మల్లెల తోట ఉండేవి. ఈ కోటను ఎంతోమంది రాజులు యుద్ధంలో గెలవాలని చూశారు కానీ వెలమరాజులువీరుల వలెషూరు ల వలె పోరాడి కోటను కాపాడుకొనే వారు. ఈ కోటను మళ్ళీ పాదుషా శ్రీకృష్ణదేవరాయ వంటి రాజులు కూడా గెలవాలని చూశారు. కోట పైభాగాన రామాలయం శివాలయం వంటిదేవస్థానాలు ఇప్పటికీ కనిపిస్తూ ఉంటాయి. ఇప్పుడు ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున శివాలయంలో పూజలు నిర్వహించడం చేస్తారు.
కొండ పై భాగానఉన్నటువంటి కోనేరు ఏ రోజు కూడా మీరు లేకుండాఉండదు. కోటలో మంచినీరు బావి ఉంటుంది ఈ బావి నీరు తేనె వలె

తీయగా ఉంటాయి. కోట పై నుంచి చూస్తే దేవర కొండ చుట్టూ ఉన్నటువంటి ప్రాంతం మొత్తం కనిపిస్తూ ఉంటుంది అంత ఎత్తుగా ఈ కోట నిర్మాణం అనేది ఉంటుంది.

అభ్యాసం;. మరికొన్ని వ్యాసాలు  రాయండి.

15.ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి ప్రతి పదార్థం రాయండి.

సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముంజేదోయి సంధింపడే
పరివారంబును జీర డభ్రగపతిం బన్నింప డాకర్ణికాం
తర ధమ్మిల్లము జక్క నొత్తడు వివాదప్రొద్ధతశ్రీ కుచో
పరిచేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహియై

ప్రతిపదార్థము:

| | |
|---|---|
| గజ ప్రాణావనోత్సాహియై | = గజరాజు యొక్క ప్రాణాలను కాపాడాలని ఉత్సాహం గలవాడై |
| సిరికిన్ | = లక్ష్మీదేవికి |
| చెప్పడు | = చెప్పలేదు |
| శంఖ చక్ర యుగముంన్ | = శంఖము, చక్రము అనే రెండింటిని |
| చేదోయిన్ | = తన రెండు చేతుల యందు |
| సంధింపడు | = చేర్చడు |
| ఏ పరివారంబును | = ఏ పరి జనమునూ |
| చీరడు | = పిలువలేదు |
| అభ్రగపతిన్ | = పక్షి రాజు అయిన తన వాహనమైన గరుత్మంతుని సైతం |
| పన్నింపడుఆకర్ణికాఅంతర, | = ఎక్కుటకు సిద్ధపరచ కొనలేదు |
| దమ్మిల్లమున్ | = చెవి కమ్మల మధ్య వరకు జారిన జుట్టుముడి |
| చక్కనొత్తడు | = సరి చేసుకొన లేదు |
| వివాద | = ప్రణయ కలహము నందు |

| | |
|---|---|
| ప్రొద్ధుత | = బాగా మీదికి పోయిన |
| శ్రీ | = లక్ష్మీదేవి యొక్క |
| కుచ | =స్తనములయొక్క |
| ఉపరి | =పైనగల |
| చేలఅంచలం | = పైటకొంగు లు |
| ఐనన్ | = కూడా |
| వీడడు | = చేతి నుండి విడిచిపెట్టలేదు. |

16.ఈ క్రిందిపద్యాన్ని చదివి పశ్న లకు సమాధానాలు రాయండి.

"అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెముండుటెల్లకొదువగాదు
కొండయద్దమందు కొంచెమైయుండదా
విశ్వదాభిరామ వినురవేమ."

అభ్యాసం

1. అధికులమని ఎక్కడ అనరాదు? జ: అనువుగాని చోట

2. కొండ దేనియందు చిన్నగా కనబడుతోంది? జ: అద్దము నందు

3. 'కొదువ' అనేపదానికిఅర్థం ఏమిటి? జ: కొదువ=తక్కువ

4. ఈ పద్యం రాసిన కవి ఎవరు? జ: వేమన

5. అధికులను ఈ పద్యంలో దేనితో పోల్చారు? జ: కొండతో

17..సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ రాయగలగాలి

20/05/2020,
xxxxxxx.

మంచినీటి సరఫరా శాఖ చీఫ్ ఇంజనీర్ గారికి,
నమస్కరించి వ్రాయునది,
దాత్రి రాయు విన్నపము.

అయ్యా,

మా ప్రాంతంలోని ప్రజలు మంచి నీటి సరఫరా సక్రమంగా లేక చాలా ఇబ్బందులు అనుభవిస్తున్నారు. సుమారు  పదిహేను రోజులుగా మా ప్రాంతంలో, అందులోనూ ముఖ్యంగా మా వీధి లో మంచి నీటి పంపు లో పనిచేయడం లేదు. ప్రజలు తాగేందుకు చుక్క నీరు దొరకక అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం బావి నీటితోనే సరిపెట్టుకుంటున్నారు. కాబట్టి మీరు వెంటనే తగు చర్యలు తీసుకొని పంపండి పని చేయునట్లు చూడవలసిందిగా కోరుచున్నాము.

ధన్యవాదములు.....

ఇట్లు
తమ విధేయులు
ఎక్స్ఎక్స..

చిరునామా:
చీఫ్ ఇంజనీర్ మంచినీటి సరఫరా శాఖ కార్యాలయం,
హైదరాబాద్.

## 18.చదివిన ఒక పాఠం లేదా రచయిత గురించి వ్రాయము

డాక్టర్ గుర్రం జాషువా

తెలుగు సాహిత్యంలో దళిత వేదనకు, ప్రతిఘటన చైతన్యానికి, దిక్కార స్వరానికి తొలి ప్రతినిధి గుర్రం జాషువా. జాషువా కవిత్వాన్ని అతని వ్యక్తిత్వం నుంచి విడదీసి చూడలేము. అవి ఒకదానికొకటి కారకాలు. అవిభాజ్యంగా కలిసి మండిన అనల జ్వాలలు అని సినారె తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆధునికాంధ్ర సాహిత్య రంగంలో తొలి తరం కవులు అన్నివిధాలా విలక్షణంగా ప్రసన్నమయ్యే మహనీయమూర్తి జాషువా. వారిది రాపిడి పడ్డ జీవితం. రాపిడిలో రాణించిన ప్రతిభ. ప్రతిభతో గుబాళించిన కవిత. కుల మత విద్వేషంబుల్ తల సూపని కళా రాజ్యం కోసం కలలు గన్న ఆశావాది, సమతా వాది, మానవతావాది జాషువా అని జి.ఎన్.రెడ్డి ప్రశంసించారు.

1895, సెప్టెంబర్ 28న గుర్రం వీరయ్య లింగమ్మ దంపతులకు జన్మించారు. బాల్యంలో అనుభవించిన పేదరికం, కులమత బేధాలు, అవమానాలు లోంచి జాషువా కవి గా రూపాంతరం చెందాడు. ప్రాథమిక ఉపాధ్యాయుడిగా, ఆకాశవాణిలో తెలుగు ప్రొడ్యూసర్ గా పనిచేశారు. అనాధ, స్వప్న కథ, గబ్బిలం, ముసాఫరులు, ఫిరదౌసి, ముంతాజ్ మహల్, కాందిశీకుడు మొదలైన రచనలతో ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న వారు జాషువా. కవికోకిల, కవితా విశారద, నవయుగ కవి చక్రవర్తి, వీరి బిరుదులు.

" రాజు మరణించె నొకతార రాలిపోయె
కవియు మరణించె నొకతార గగనమెక్కె
రాజు జీవించె రాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకల యందు "

జాషువా గారు నిజంగా సుకవి ఇప్పటికి ప్రజల నాలుకల మీద మాత్రమే కాదు, హృదయాలలో కూడా సజీవంగా ఉన్నాడు. అసలైన కీర్తిశేషుడు జాషువా గారు.

" ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు జీవించు వాణి దు:
ఖితమ తులైన పేదల పకీర శూన్యములైన పాత్రలన్
వెతుకు విధల్పరీ భరత మేదిని : ముప్పది మూడు కోట్ల దే
వత లెగవడ్డ దేశమున భాగ్య విహీను లక్షత్యులాఋ నే? "

జాషువా విగ్రహారాధనను ఇష్టపడేవాడు కాదు. సమాజంలో ఆకలితో అల్లాడి పోతున్న పేద ప్రజల్ని కాదని ఉన్నవాళ్లకి పెట్టడం ఏంటని నిలదీశారు.

19.విద్యార్థిఏదైనా రచన విషయాన్ని చదివి అర్థం చేసుకొని రచయిత యొక్క ఉద్దేశాన్ని తెలపడం స్వీయ అనుభవాలను అన్వయించుకొని సమర్థించడం, వ్యతిరేకించడం చేస్తారు.

నీవు చదివిన ఒక పాఠ్యభాగంలోని ఒక పద్యాన్ని గూర్చి విశ్లేషించుము.

విశ్వరూప సందర్శనం లో బమ్మెర పోతన రాసిన ఒక పద్యం నన్ను చాలా ఆకట్టుకుంది. శ్రీకృష్ణుని బాల్య క్రీడలకు సంబంధించిన ఘట్టము. శ్రీకృష్ణుని అల్లరిచేష్టలకు విసిగిపోయిన గోపికలు యశోదమ్మకు శ్రీ కృష్ణుడు మన్ను తిన్నాడని చెబుతారు. అప్పుడు యశోదమ్మ చిన్ని కృష్ణుడిని మన్ను ఎందుకు తిన్నావు అని కోపం చేయగా, శ్రీకృష్ణుడిచేచెప్పబడిన పద్యం నన్నెంతో ఆకర్షించింది.

"అమ్మ మన్ను దినంగ నేశిశువనో,

యాకొంటినో వెర్రినో నమ్మం జూడకు వీరిమాటలు మదిన్ నన్నీవు గొట్టంగ దా రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కాదేనిన్ మదియాస్య గధమ్మాఘ్రాణము సేసినా వచనముల్ దప్పైన దండింపవే"

అమ్మా! నేను చిన్న పిల్లవాడినా! మన్ను తినడానికి .ఇంతకుముందేకదా నీవు నాకు అన్నం తినిపించావు. మళ్లీ ఇప్పుడు ఎందుకు ఆకలి వేస్తుంది. నేను అంత తెలివి తక్కువ వాడినా. వీరందరూ కావాలని నన్ను దండించాలని నీకు అబద్ధాలు చెబుతున్నారు. చూడు అంటూ నోరు తెరిచి చూపించగా విశ్వం మొత్తం నోటిలో తిరుగుతూ కనిపించడం, ఈ పాఠం పేరు సార్థకమైన తీరు నన్నెంతో ఆకట్టుకుంది. అందుకేఒక పాఠం లోని సారాంశం, ఆ పాఠం యొక్క శీర్షికలోనేఉంటుందని అర్థం చేసుకున్నాను.

అభ్యాసము

20..వివిధ రకాల భాషా పద సామగ్రిని చదివి అర్థం చేసుకుని విద్యార్థితన ఇష్టాఇష్టాలను, అభిప్రాయాలను వివరించగలుగతారు

1. నడుంబిగించి - తెలుగు భాష ధరలపైనడుంబిగించారు
2. అతలాకుతలం - 2021లో కరోనా వైరస్ వల్లఎంతో మందిజీవితాలు అతలాకుతలం అయ్యాయి
3. అపురూపం - మా పాపాయి పెయింటింగ్ ని ఎంతో అపురూపంగా చూసుకుంటాం

మీకు తెలిసిన కొన్ని భాషా పద సామాగ్రిని ఉపయోగించి వాక్యనిర్మాణం చేయండి.

బోసినవ్వులు - పసిపాప బోసినవ్వులతో అందరిని ఆనందపరుస్తూ ఉంది

2 . సందేహము - నాకు కలిగిన సందేహానికిపరిష్కారం లభించింది

3. ఆర్తనాదాలు - బస్సు ప్రమాదంలో గాయపడిన వారు ఆర్తనాదాలు చేస్తున్నారు

21.విభిన్న సందర్భాల్లో రాసేటప్పుడు విద్యార్థులు అవసరమైన నూతన పద వాక్య నిర్మాణాలు జాతీయాలు, సామెతలు మొదలైనవాటిని యోగిచేయగలుగుతారు.

1. మీరు నేర్చుకున్న పాఠ్యభాగంలో జాతీయాలు కానీ సామెతలు కానీ ఉపయోగించి రాసిన మీకు నచ్చిన కొన్ని అంశాలను పేర్కొనండి. డాక్టర్ రుక్నుద్దీన్ గారు రాసినటువంటిజానపద సాహిత్యంలో హాస్యం అనేటువంటిపాఠ్యభాగం నాకు చాలా బాగా నచ్చింది.

ఈ పాఠ్య భాగంలో అనేక రకాల హాస్యాలు పేర్కొనడం జరిగిందిఅసంగత భావన వల్లహాస్యం, శబ్దచమత్కార సృష్టి వలన హాస్యం, భావ చమత్కార వర్ణన వల్లహాస్యం, వావి వరసల పరిహాసము వలన హాస్యం మొదలగు హాస్య రకాలను విభజించారు. ఇందులో భావము కారణాల వల్లహాస్యం నాకు చాలా నచ్చింది

"కట్టెలు తేరా తిమ్మా

కాలు గుంజు తాయమ్మ
పిడకలు దేరా తిమ్మ
పిక్కలు గుంజుతాయమ్మ
చిప్ప దెచ్చుకోర తిమ్మా
గట్లచెప్పు మా యమ్మ"

"పస్రాదానికిబలిష్టం - పనికినీయదృష్టం", 'తిండికితిమ్మరాజు - పనికిబండారాజు 'అనేతెలుగు సామెతలను అక్షరాల అమలుపరిచేసోమరిపోతును వర్ణించడమేఈ గేయంలో తెలుస్తుంది. ఈ గేయం వినగానేనాకు చాలా నవ్వు వచ్చింది. ఏమి పని చేయకుండా కేవలం తినడానికిమాత్రమ్ ేఉండేసోమరిపోతులను గూర్చి ఈ గేయంలో వివరించబడింది. అనగా ఈ గేయం విన్న తర్వాత సోమరిపోతులు కూడా ఇలా ఉండకూడదు అనేటువంటిఅభిప్రాయానికివస్తారని నా నమ్మకం. అంతేకానీ ఇంకా సోమరిపోతులు గా తయారవ్వకూడదు అని హాస్యంతో చక్కని సందేశాన్ని అందిస్తుందిఈ గేయం.

22.ఈ క్రిందిపదాలను ఉపయోగిస్తూ మీ సొంత భాషలో వాక్య నిర్మాణాన్ని తయారుచేయండి

ఇంద్రదనుస్సు ,ముగ్ధురాలు, చేప, ఈత, వటుడు, గుమ్మడి.

బతుకమ్మ పండుగ సందర్భంగా లలిత వాళ్ళ నాన్న అనేక వాళ్లపువ్వులు అన్నింటిని తీసుకొచ్చారు ఇందధనస ్ర ్సు వంటిరంగుల తో పువ్వులు లలితను ముగ్ధురాలిని చేశాయి లలిత వాళ్ళ అమ్మ పెద్దబతుకమ్మ పేర్చుతుంటేలలిత చిన్న బతుకమ్మ పేరుస్తూ "చేపకు ఈత నేర్పించాల్సిన అవసరం లేదన్నట్లు" తల్లిని అనుసరిస్తుందిచేపకు ఈత నేర్పించాల్సిన లేదన్నట్లు తల్లిని అనుసరిస్తుందితంగేడు ,గునుగు, గుమ్మడి, చామంతి, గులాబి ,సీతజాడ మొదలగు రంగు రంగు పువ్వులతో" ఇంతింతైవటుడింతై" అన్నట్లు ఎంతో గౌరమ్మను పెట్టిపూజించారు.

23.ఒక విషయాన్ని విభేదిస్తూ లేదా సమర్థిస్తూ సరైన కారణాలతో రాయగలగాలి. తెలిసిన లేదా తెలుసుకున్న విషయాన్ని సమర్థిస్తూ , ఊహిస్తూ , వివరిస్తూ తగిన కారణాలతో రాయగలుగుతారు

మహా భారతం లోని నాకు నచ్చిన భీష్ముని పాత్ర

భీష్ముడు యవ్వనం లోనేతన జీవితంనకు కొన్ని గీతలు గీచుకున్నాడు. తండ్రిసుఖము కోరితన సుఖమును త్యాగం చేశాడు. వివాహ సౌఖ్యమును, రాజ్యకాంక్షను శాశ్వతంగా వదులుకున్నాడు. కఠోర బ్రహ్మచర్యం స్వీకరించి స్వార్థమును జయించినాడు. ఒంటరివాడు అయ్యాడు. అయినను కురు వంశానికిదూరంగా వెళ్లకుండా వంశ పతిరక్షకొరకు, కౌరవుల శ్రేయస్సు కోసం మొదటినుండిపాటు పడినాడు. అన్నదమ్ముల యుద్ధములో నేనెందుకు పాలుపంచుకోవాలని అనుకోకుండా కౌరవ పక్ష సైన్యాధ్యక్ష పదవిని స్వీకరించాడు. కౌరవుల కొరకు తన శక్తినంతా ధారపోసిచివరికా కుటుంబ కలహముల తోడనేకలత చెంది, కృశించి చివరకు తన చావు రహస్యమును శత్రుపక్షమునకు చెప్పి మరణం పొందాడు.

24.విరామ చిహ్నాలు పాటిస్తూ వాఖ్య భేదాలను సందర్భోచితంగా ఉపయోగించి రాయగలుగుతారు.

“ఛ! ఛ! కొంచెం చెబితేబస్సాపుదుం కదండీ .... ఫ్లోరంతా పాడయిపోయింది

కండక్టర్ విసుక్కున్నాడు. ఒళ్లు స్వాధీనం తప్పుతుంది. గుండెలు ఎంతో వేగంగా కొట్టుకుంటున్నాయి

ముందుకు తూలి ఎదుటిసీటుకినుదురు కొట్టుకుంది.

“అరర్రే.... పాపం...." నాయుడిగొంతుకేఅది

నా తలని, గడ్డితవ్వడానికి, కట్టెలు చీల్చటానికీ, పేరుశనగ మోటుగా

ఒలవటానికిపుట్టాయనుకున్న మోటు చేతులే జాలిపడిఅప్యాయంగా పట్టుకుని

దుమ్ముపట్టిన, తెగ మాసిన, అసహ్యకరమయిన ఒడిలోనేపడుకో బెట్టుకున్నాయి.

నా కాలిపోతున్న నుదుటిని నెమ్మదిగా నిమిరి, నా కళ్ళని మెత్తగా, చల్లగా

మూసినవి ఆ మోటు మురికిచేతులే.... ఆ చేతులా జిడ్డుతల నాయుడివే.

25.ఈ క్రిందిపదాల చివర విరామం చిహ్నాలు ఉపయోగించండి

1. అవును.
2. అవునా!
3. ఎందుకు?
4. ఆహా!

5. అయ్యో!

6. కమల్, లలిత్ మొ...

26. మీ పరిసరాల్లో జరిగిన ఏదైనా సంఘటనను వాడుక భాషలో సంభాషణగా రాయండి.

జ. రాజు : ఏందే అక్క అట్లు ఉండావు? సీత : హూ..... రాజు: ఏందే ఉలకవు? పలకవు? సీత : ఏంది ? ఏంది? రాజు: అట్ల గుడ్లు మిటకరించి చూస్తావ్ ఏంటి? సీత :అయినా గాకున్నా గాని నా గొడవ ఎందుకు? రాజు : ఏందే గిగొడవేంటి? సీత: నన్ను కాలేజీ మాన్ పుడతారట. రాజు: ఏ? సీత :ఇంట్లో పని కావాలి ఆట. రాజు :ఆడోళ్ళు చదవకూడదా ఏంటి? నన్ను మాన్ పియర్ గా ,నిన్ను మాన్ పియర్, కాలేజీ కిపెళ్దాం అని రాజు అక్క చదువు కాపాడాడు.

27.పాట కరుణ వ్యాధి వలన కలిగిన బాధలను తెలుపుతూ పాట రాయండి.

పిల్లా జెల్లా ఇంటికాడ ఎట్లా ఉండ్లు నా ముసలి తల్లి ఏమి పెట్టి సా దుతుందో పూట పూట చేసుకుని బతికే టోళ్ళూట గడువా ఇంతదూరం వచ్చి నో ళ్ళం దేశ మేమో గొప్పదాయే మా బతుకులేమో చిన్న వాయే మాయదారిరోగం వచ్చి మా బతుకు మీద మన్ను పోసి ఏమి బతుకు ఏమి బతుకు చెడ్డబతుకు చెడ్డబతుకు #2# పేద రోగం కంటేపెద్దరోగ ముందా ? అయినా వాళ్ళ కంటేపెద్ద అండ ఉందా? కష్టకాలం ఇంటికాడ ఉంటే సాలు కలిసిమెలిసి కలో గంజో తాగే టోళ్ళం బస్సులో ద్దు బండ్లు వద్దు అయ్యా సారు విడిచిపెడితేనడిచి నేను పోత సారు.

28.కళాశాల పరిశుభ్రత కోసం అందరూ కృషిచేయాలని తెలిసేటట్లు కరపతం్రరాసిపద్రర్శించండి.

పరిశుభత్ర అలా వేగంగా వెళ్ళిపోకండి. ఒక్కసారిఆగండిపిల్లలు. ఒక్కసారి పరిసరాలను చూడండి. ఎంత అపరిశుభం్రగా ఉన్నాయో? మన ఇల్లు మాతమ్ర కాదు. కళాశాల, వీధులు, పరిసరాలు శుభం్ర చేసుకోవాలి కదా! మన పధ్రానమంత్రిగారు, మన ముఖ్యమంత్రిగారు స్వచ్ఛభారత్ గురించి పడుతున్న తపనను అర్థం చేసుకొందాం. మన తెలంగాణ అభివృద్ధిలో పోటీపడుతున్నాం కదా! అలాగేపరిశుభత్ర విషయంలోనూ పోటీపడదాం. బంగారు- తెలంగాణ కల నెరవేరుతుంది. పరిశుభమ్ర ైన తెలంగాణ మన లక్ష్యం కావాలి. పరిశుభమ్ర ైన తెలంగాణ రూపొందించుకోవడంలో అందరం నడుం బిగిద్దాం. ఈ రోజు నుండేచెత్తా చెదారం ఏరేద్దాం. అనుకొన్నదిసాధిద్దా ఆదర్శంగా నిలబడదాం. జైతెలంగాణ! ఇట్లు, పరిశుభత్ర కమిటీ, వరంగల్ ఈస్ట్ కాపాడాడుమ

.

# వ్యాకరణం *

*భాష లక్ష్యం అయితేవ్యాకరణం లక్షణం.

*లక్షణం ఎప్పుడూ లక్ష్యాన్ని అనుసరిస్తుంది.

లక్ష్యం- లేనిదేలక్షణానికిఅవకాశమేలేదు.

ఉద్దేశ్యం-*భాష ఎలా ఉందో తెలుసుకోవడానికివ్యాకరణం సృష్టి.

*భాష రాని వాళ్ళు, భాష ఆత్మ తెలియని వాళ్ళు ఆ నియమాలను పాటించి నేర్చుకుంటారు. భాషను అభివృద్ధి చేసుకుంటారు. ముందుకు పోయి భాష ఆత్మను తెలుసుకున్న వారు క్రమంగా దాన్ని శాసించగలుగుతారు

*భక్తిగా, అణకువగా, శద్ధగా, తపనతో ఏదిపాటించినా అదిచివరికివశం అవుతుంది.

*"యద్యపిబహునాధీషేతథాపిపఠ పుత్రవ్యాకరణమ్ స్వజనః శ్వజనోమాభూత్ సకలం శకలం సకృత్ శకృత్!" అని సంస్కృత శ్లోకం.

ఒక తండ్రితన కొడుకుకివ్యాకరణం చదవాల్సిన అవసరాన్ని చెప్తూ చెప్పిన శ్లోకం ఇది

"నాయనా! నీవు గొప్ప చదువులు ఏమీ చదువుకోకపోయినా సరే. వ్యాకరణం మాతం్రచదువుకో. ఎందుకంటే 'స్వజన = తనవారు' ని, 'శ్వజన= కుక్కలు' అని, 'సకల= సమస్తం' ని, 'శకల= భాగం' అని 'సకృత్ =ఒకప్పుడు' ని, 'శకృత్= మలం' అని పొరపాటుగా ఉచ్చరించకుండా ఉండటానికిఅని దీని భావం

. *వ్యాకరణం చదవకపోతే, శబ్దస్వరూపం సరిగా తెలియదు. అందువల్లఉచ్చారణాదుల్లో పొరపాట్లు చేసేఅవకాశం ఉంది. అలాంటిపొరపాటు చేయకుండా ఉండడానికిపతిర విద్యార్థితప్పకుండా వ్యాకరణం చదవాలి.

1.వ్యాకరణం లేకుండా భాషను నేర్చుకోవడం

2.చిల్లులు పడిన పుట్టిలో నదిని దాటడం

3.పథ్యం లేకుండా ఔషధాన్ని సేవించడం - ఈ మూడూ వ్యర్థపయ్ర త్నాలే. దీన్ని బట్టిభాషాధ్యయనంలో వ్యాకరణానికిఎంత ప్రాధాన్యం ఉందోతెలుస్తుంది.

శ్రీమద్రామాయణంలో వాల్మీకిమహర్షిహనుమంతుని వ్యాకరణ పాండిత్య పకర్ర ్షను వర్ణించాడు.(ఈ హనుమంతుడు వ్యాకరణాన్ని బాగా వినినట్లున్నాడు. ఎంత మాట్లాడినప్పటికీకొంచెం కూడా అపభాష మాట్లాడలేదు) అని. దీనిని బట్టి వ్యాకరణ జ్ఞానం తెలిసినవాడు అపశబ్దాలను పలుకడని స్పష్టమవుతుంది.

*బాల వ్యాకరణం-పరవస్తు చిన్నయ సూరి (1858)

*ప్రౌఢ వ్యాకరణం- బహుజనపల్లి సీతారామాచార్యులు(1885)

## 1.సంధులు నిర్వచనం:

*పూర్వ స్వరానికిపరస్వరం ఏకాదేశమవడం.

*రెండు అక్షరాల కలయిక

*రెండు అచ్చుల మధ్య జరిగేమార్పు సంధికార్యం.

*ఒక పదాన్ని రెండు అర్థవంతమైన పదాలుగా విడదీయడం. స్వరము: అనగా అచ్చు. స్వయంగా పక్రాశించునది.

*వర్ణాంతరాపేక్ష లేకుండా స్వయంగా ఉచ్చరింపబడునవి కాబట్టిఅచ్చులను స్వరాలు అంటారు.

సంధికార్యం 4 రకాలు:

1. వర్ణలోపం: సంధిజరిగినప్పుడు ఒక వర్ణం లోపించడం.

ఉదా: ప్రాత + ఇల్లు = ప్రాయిల్లు ( ' త ' లోపించింది)

2. వర్ణాగమం: ఒక వర్ణం వచ్చి చేరడం. (మిత్రుని లాగ) *సంధిలేనిచోట, జరిగేఅవకాశం లేని చోట ఒక వర్ణం ఆగమంగా వస్తుంది. ఉదా:మా + అమ్మ = మాయమ్మ ( య ఆగమంగా వచ్చింది )

3. వర్ణాదేశం:ఒక వర్ణానికిబదులు ఇంకొక వర్ణం వచ్చిచేరడం.(శత్రువు లాగ) ఉదా: కూర + కాయ = కూరగాయలు ( ' కా ' కిబదులుగా ' గా ' వచ్చి చేరింది.)

4. సంశ్లేషము: పూర్వపదంలోని చివరిహల్లు, పరపదంలోని మొదటిహల్లుతో కలవడం. ఉదా: పూచెను + కలువలు = పూచెన్ + గలువలు = పుచెన్గలువలు ఈ 4 రూపాలను 'సంధిస్వరూపం' అంటారు. దీనిని 'బహుళము' అంటారు.

పూర్వపదం : ఒక పదాన్ని విడదీయగా '+' గుర్తుకు ఎడమవైపు ఉన్న పదం. పరపదం: ఒక పదాన్ని విడదీయగా '+' గుర్తుకు కుడివైపు ఉన్న పదం.

*సంస్కృత పదాలతో ఏర్పడేవి సంస్కృత సంధులు.

ఉదా: సవర్ణదీర్ఘసంధి, గుణ సంధి, వృద్ధిసంధి, యణాదేశ సంధిమొదలైనవి

*తెలుగు పదాలతో ఏర్పడేవి తెలుగు సంధులు.

ఉదా: అత్వ సంధి, ఇత్వ సంధి, రుగాగమ సంధి, టుగాగమ సంధి,గడదవాడేశ సంధి, త్రిక సంధిమొదలైనవి.

సాధన: I.పదాలను విడదీయండి:

1. శరణాగతుడు

2. లక్షాధికారి

3. జితేంద్రియుడు

4. హితోక్తి

5. భువనైక

6. రక్తపు చుక్క

7.స్వాగతం

8. గుర్వాజ్ఞ

9. అగ్గజేంద్రుడు

10.వాడు గొట్టె

11ఎక్కడున్నావ్

12.రామాలయం

13..అభ్యుదయము

14. బాధ సేయు

15. ఎక్కడ

16. కీలకమైన

17.పుట్టినిల్లు

అభ్యాసం

నిత్యజీవితంలో ఉపయోగించేకొన్ని పదాలను విడదీయండి.

## 2.సమాసాలు

**నిర్వచనం**: సమర్ధవంతమైన రెండు లేక అంతకంటే ఎక్కువ పదాలు ఒకే పదంగా రూపుదిద్దుకోవడం సమాసం.

వేరు వేరు అర్థములు గల పదములు ఒకే అర్థము గల పదం గా రూపొందిట సమాసం.

*సమాస పదంలో పూర్వ పదం, ఉత్తర పదం ఉంటాయి.

ఉదా: ఎర్రగులాబి అనేదిసమాస పదం. దీనిలో ఎర్రఅనేదిపూర్వ పదం. గులాబి అనేదిఉత్తర పదం. ఎర్రఅంటేఎరుపు రంగు అని అర్థం. గులాబి అంటేఒక పుష్పం. ఆ రెండు పదాలు కలిపిసమాసం చేస్తే, ఆ గులాబి ఏ రంగులో ఉందో తెలుస్తుంది.

*సమాస పదానికి, విగ్రహ వాక్యం ఉంటుంది.

*ఎర్రగులాబీ అనేదిఒక సమాస పదం అవుతుంది.

*ఎర్రనైన గులాబి అనేదివిగ్రహ వాక్యం అవుతుంది.

విభక్తిపత్ర్యయాలు:

. డు,ము,వులు -పథమ్ర ా విభక్తి

2.నిన్, నున్, లన్, కూర్చి, గురించి -ద్వితీయా విభక్తి

3.చేతన్, చేన్,తోడన్, తోన్ -తృతీయా విభక్తి

4. కొఱకున్, కై -చతుర్ధీవిభక్తి

5. వలనన్, కంటెన్, పట్టి -పంచమీ విభక్తి

6. కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ -షష్ఠీవిభక్తి

7. అందున్, నన్ - సప్తమీ విభక్తి

సమాసాలు- రకములు: అర్థాన్ని బట్టి 3 రకాలు.

1. తత్పురుష సమాసం: ఉత్తర పద ప్రాధాన్యం గలది. విభక్తులతో ఏర్పడేది. నఞ్ తత్పురుష సమాసం: అకారము,నకారము సమాస పదానికిమొదట ఉండి, వ్యతిరేక అర్థాన్ని ఇచ్చే సమాసం.

2. కర్మధారయ సమాసం: సమాస పదాలలో ఒక పదం విశేషణం, మరొక పదం విశేష్యం(నామవాచకం) అయితేఆ సమాసాన్ని కర్మధారయ సమాసం అంటారు.

3. బహువ్రీహివ్రీ ిసమాసం:అన్య పదార్థపధ్రానమైన సమాసం.కలది, కలవాడు అని అర్థం గల విగ్రహ వాక్యం వచ్చే సమాసం.

సాధన: I.ఈ క్రిందిపదాలలో పూర్వ, ఉత్తర పదాలను గుర్తించి, విగ్రహ వాక్యాలు రాయండి.

1. అర్ధరాత్రి
2. గంగాధరుడు
3. సభా భవనం
4. అగ్నిభయం
5. చీకటిభయం
6. అనంతం
7.మాట నేర్పరి
8.అన్యాయము
9.తెల్లకలువలు.
10. తెల్లని వెన్నెల

అభ్యాసం

నిత్య జీవితంలో ఉపయోగించేకొన్ని సమాస పదాలను రాయండి.

## 3.ఛందస్సు

*ఛందస్సు ఆరు వేదాంగాలలో ఒకటి.

*వేద పురుషునికిఛందస్సు పాదం వంటిది. *శిక్ష,వ్యాకరణం,ఛందస్స,నిరుక్తం,జ్యోతిషం,కల్పం అనేఆరు వేదాంగాలు వేద పురుషునికిఆరు అంగాల వంటివి.

ఛందస్సు పరిచయం:

*ఛందస్సును 'ఛందము' అని కూడా అంటారు.

*పద్య, గేయ లక్షణాలను గురించి చెప్పే శాస్త్రం

ముఖ్య అంగాలు:

1. గురువులు, లఘువులు,

2. గణాలు,

3. పాద నియమం,

4. యతి,

5.ప్రాస ప్రాస్వము: ఒక మాత్రా కాలంలో పలుకబడేది.

ఉదా: అ,ఇ,క,క్క,క్ర

దీర్ఘము: రెండు మాతల్ర కాలములో పలుకబడేవి.

ఉదా: ఆ, ఈ, ఊ,కా, గ్గే,వ్యో

ప్లుతము : మూడు మాతల్ర కాలంలో పలుకబడేది.

ఉదా: ఐ (అ + ఇ + య్) ఔ (అ + ఉ + వ్) వ్యంజనం: అర్ధమాత్రకాలంలో పలుకబడేది.

పొల్లు హల్లులన్నీ వ్యంజనాలు.

ఉదా: క్, గ్, చ్, ల్ల్, వ్వ్, ప్ర్.

*లఘువు -ఒక మాత (్రచిటిక)

గురువు -రెండు మాతల్రు

*మాత్రఅంటేఒక క్షణంలో నాలుగో భాగం.

**లఘువు స్వరూపం:**

*హ్రస్వాచ్చులన్నీ లఘువులు ఉదా: అ - ఇ - ఉ - ఋ - ఎ - ఒ

*హ్రస్వాచ్చులతో కూడిన హల్లులన్నీ లఘువులు ఉదా: క - గి - పు - చు - జృ - టె - డొ

*దీర్ఘాలు కాని ద్విత్వాక్షరాలన్నీ లఘువులు. ఉదా: క్క- గ్గి- ప్పు- చ్చు- జ్జృ - ట్టె - డ్డొ - వ్వ - ల్ల - ళ్ళ - మ్మ-య్య.

*దీర్ఘాలు కాని సంయుక్తక్షరాలన్నీ లఘువులు.

ఉదా: క్య - గ్రి - ప్ల - మ్ని - వ్య - ర్త - ల్మ

*అరుదైన కొన్ని సంయుక్తాక్షర పూర్వ అక్షరాలు I I I ఉదా:అద్రుచు, విద్రుచు, కద్రువ

*అరసున్నతో కూడిన హ్రస్వాక్షరాలన్నీ లఘువులు. I I I ఉదా: అఁ ట, ఇఁ క, చుఁ డు

గురువు స్వరూపం:

*దీర్ఘాచ్చులన్నీ గురువులు. ఉదా: ఆ - ఈ - ఊ - ఏ - ఐ - ఓ - ఔ

*దీర్ఘాచ్చులతో కూడిన హల్లులన్నీ గురువులు. ఉదా: కా-గీ - చూ - జ్యా- టే - పై-డో -లౌ

*ద్విత్వాక్షరాలకు ముందున్నవి. U U U U U ఉదా: అమ్మ, అత్త, అన్నం, కర్ర, లచ్చి,

*సంయుక్తాక్షరాలకు ముందున్నవి. U U U U U ఉదా: కన్య, రమ్య, నిల్వ, రక్ష, ధర్మ

*పూర్ణబిందువు (నిండు సున్న ) తో కూడినవన్నీ. U U U U U ఉదా: గంప, అంట, గంగ, నిండు, మంట

*విసర్గతో కూడిన అక్షరాలన్నీ గురువులు. U U U ఉదా: దుఃఖము, ప్రాతః, మనః, అంతఃపురము

*పొల్లు హల్లుతో కూడిన అక్షరాలన్నీ గురువులు. U U U U ఉదా: అటన్, గాంచెన్, అన్, చ క్రిన్ గణాలు:

*పద్యంలోని పతీర పాదం నిర్దిష్టమైన గణాలతో ఏర్పడుతుంది.

*గణాలలో గురువు మరియు లఘువులను ఉపయోగిస్తారు. అంటేగురువు, లఘువులు కలిసిగణాలు ఏర్పడతాయి.

లఘువు యొక్క గుర్తు - I గురువు యొక్క గుర్తు - U

గణాలు రకాలు: I.అక్షరాల సంఖ్యను బట్టి: 4 రకాలు

1. ఏకాక్షర గణాలు: ఒకేఅక్షరం ఉన్న గణాలు.

*ఇందులో ఒకేగురువు లేదా ఒకేలఘువు గణం అవుతుంద.

ఇవి మొత్తం 2.అవి: 1.ల - I 2.గ -U 2.

2.ద్వ్యక్షర గణాలు: రెండక్షరాల గణాలు. ఇవి మొత్తం 4. అవి: 1. లగ/వ - IU 2. గల/హ - UI 3. లల - I I 4. గగ - U U

3. త్ర్యక్షర గణాలు: మూడక్షరాల గణాలు.

ఇవి మొత్తం 8.అవి: 1.మ-U U U 5.న - I I I 2.భ -U I I 6.య-I U U 3.జ -I U I 7.ర -U I U 4 స -I I U 8.త -U U I

4. చతురక్షర గణాలు: నాలుగక్షరాల గణాలు. ఇవి మొత్తం 16.

*అయితేవీటిలో పధ్రానంగా ఉపయోగించేవి

1.నలము (నగణము + ఒక లఘువు) నల- I I I I

2.నగము (నగణము + ఒక గురువు) నగ- I I I U

3.సలము (సగణము + ఒక లఘువు సల-I I U I

స్వభావాన్ని బట్టి: సూర్య, ఇంద, ్రచంద్రగణాలు.ఇవి దేశీయ గణాలు.

1. సూర్య గణాలు: 2

1. గల/హ - UI

2.నగణం - I I I

2. ఇంద్రగణాలు: 6

1.నల - I I I I

2.నగ - I I I U

3.సల - I I U I

4.భ - U I I

5.ర - U I U

6. త - U U I

ఉపగణాలు: 6 ఇంద్రగణాలు + 2 సూర్య గణాలు. ఈ ఎనిమిదింటిని ఉపగణాలు అంటారు.

మాత్రా గణ పద్ధతి: మాత్రా గణాలను సంగీతం, వచన కవిత, గేయ కవితలో ఉపయోగిస్తారు.

3. పాద నియమం: సాధారణంగా పద్యంలో 4 పాదాలుంటాయి.

*రెండు పాదాలు కూడా ఉండవచ్చు. ఉదా: ద్విపద

4.యతి: *పద్య పాదంలోని మొదటిఅక్షరాన్ని యతి లేదా వడిఅంటారు

*పద్య లక్షణాలను బట్టినిర్ణయింపబడిన స్థానంలో వడిని లేదా దాని మిత్రాక్షరాన్ని చేర్చుతారు. యతి మరియు యతిమైత్రి:

*యతి అంటేవిరామం అని అర్థం.

*పద్య పాదంలో మొదటిఅక్షరానికి, ఆ పద్యం లక్షణాలలో చెప్పబడిన యతిస్థానంలో మైత్రిగల అక్షరాన్ని వాడటాన్నే యతిమైత్రిఅంటారు.

*లయబద్ధమైన పద్య నడకలో, సహజంగా వచ్చే విరామాన్ని యతి స్థానం అంటారు.

*సంస్కృతంలో యతి విరామాన్ని సూచిస్తుంది. కానీ తెలుగు పద్యాలలో ఇదిఅక్షర సామ్యాన్ని (పోలికను) సూచిస్తుంది. అంటేఈ యతి స్థానంలో ఉండేఅక్షరం, పాదం మొదటిఅక్షరంతో యతిమైత్రిలో ఉండాలనేదినియమం.

*ఈ క్రిందిఅక్షర వర్గాలలో ఒక వర్గంలోని అన్ని అక్షరాలూ పరస్పరం మైత్రిలో ఉంటాయి.

1.అ - ఆ - ఐ - ఔ - హ - య - అం- అః

2.ఈ - ఈ - ఎ - ఏ - ఋ

3.ఉ - ఊ - ఒ - ఓ

4.క - ఖ - గ - ఘ - క్ష

5.చ - ఛ - జ - ఝ - శ - ష - స

6.ట - ఠ - డ –ఢ

7.త - థ - ద - ధ

8.ప - ఫ - బ - భ - వ

9.ణ - న

10.ర - ఱ - ల - ళ

11. ర - ఱ *పతీర వర్గంలోని అనునాసికాలు (ఙ,ఞ,ణ,న,మ) తప్ప ఆ వర్గంలోని మిగిలిన అక్షరాలు పరస్పరం యతిని పాటిస్తాయి. క - ఖ - గ - ఘ చ - ఛ - జ - ఝ ట - ఠ - డ - ఢ త - థ - ద - ధ

*యతి స్థానంలో సంధిజరిగినప్పుడు సాధారణంగా, సంధిజరగక ముందున్న అక్షరంతోనేయతి మమైత్రిజరుగుతుంది.

ఉదా: ఆరంభింపరు నీచ మానవులు విఘ్నా యాస సంతస్తులై పైఉదాహరణలో యతి స్థానం 13 అక్షరంలో సంధిజరిగింది. (విఘ్న +ఆయాస ). 'ఆ' అనేమొదటిఅక్షరానికి, యతి స్థానంలోని సంధిజరగక ముందు ఉన్న 'ఆయాస' లోని 'ఆ' అనేఅక్షరానికియతిమైత్రిచెల్లింది.

5.ప్రాస: పద్యంలోని ప్రతి పాదంలో గల రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు.

ప్రాసమైత్రి: నాలుగు పాదాలలో 2వ అక్షరంలోని హల్లు సమానంగా ఉండడాన్ని పప్రాసమైత్రిఅంటార.

ప్రాసయతి: అంటేప్రాసాక్షర స్థానంలో యతి. పద్య పాదంలో రెండోఅక్షరం ప్రాస.యతికిబదులుగా ప్రాసాక్షరంతో యతిని ఉంచడం ప్రాసయతి.

*యతిమైత్రిబదులు, ప్రాసమైత్రివాడితేదాన్ని ప్రాసయతి అంటారు. అనగా ప్రాసాక్షరానికి, యతిస్థానం తర్వాత ఉన్న అక్షరానికియతిమైత్రిచేయడాన్ని ప్రాసయతి అంటారు. ఉదా: అమ్మ రావెమా బంగారు కొమ్మ రావే దీనిలో ప్రాస యతి ఉంది. (అమ్మ - కొమ్మ = మ్మ - మ్మ)

పద్యాలు రకాలు స్వరూపాలు: పద్యం ముఖ్యంగా మూడు రకాలు:1.వృత్తాలు 2.జాతులు 3.ఉపజాతులు

1.**వృత్తాలు**: అక్షర గణాలు/నిసర్గగణాలతో ఏర్పడేవి వృత్తాలు.

*ఇవి మార్గరచనకు చెందినవి.

*స్థిరాలైన గురువులు, లఘువులు అయిన అక్షరాలు గల పాదాలతో కూడినవి వృత్తాలు.

*1వ పాదంలో ఏయేగణాలు ఉంటాయో 2,3,4 పాదాలలో కూడా అవేగణాలుంటాయి.

*వీటిలో యతి, ప్రాసనియమం ఉంటుంది. ఉదా: ఉత్పలమాల, చంపకమాల, శార్దూ లం, మత్తేభం, సగ్ధర, మహాసగ్ధర, తరళము.

గణాలు సులభంగా గుర్తించుటకు కోడ్ లు:

1) హగణం - U I (కోడ్: గుహ - గురువుతో మొదలయ్యేదిహగణం)

2)వగణం - I U (కోడ్: లవ - లఘువుతో మొదలయ్యేదివగణ)

య మా తా రా జ భా నస లగం

1.మ-U U U

5.న - I I I

2.భ -U I I

6.య- I U U

3.జ -I U I

7.ర - U I U

4 స -I I U

8.త - U U I

సూర్య గణాలు: 1) నగణం - I I I 2) హగణం - U I (కోడ్: గుహ -గురువుతో మొదలయ్యేదిహగణం)

ఇంద్రగణాలు: ఇవి మొత్తం 6. 1.నల- IIII 2.నగ - IIIU 3.సల - IIUI 4.భ - UII 5.ర - UIU 6.త –UUI

II.**జాతులు**: *జాతులు మాత్రాగణాల చేత ఏర్పడిన దేశీ ఛందోరీతులు.

*వీటిలో ఉపగణాలు కూడా ఉంటాయి

*ఉపగాణాలు - సూర్య గణాలు, ఇంద్రగణాలు, చంద్రగణాలు

*వృత్తాలలో లాగా జాతుల్లో యతి,ప్రాసలు ఉంటాయి.

జాతులు, ఉపజాతుల్లో ఎక్కువగా ఉపయోగించేగణాలు: సూర్య గణాలు: 1.నగణం - I I I 2.హగణం - U I (కోడ్: గుహ -గురువుతో మొదలయ్యేదిహగణం)

ఇంద్రగణాలు: ఇవి మొత్తం 6. 1.నల- IIII 2.నగ - IIIU 3.సల - IIUI 4.భ - UII 5.ర - UIU 6.త - UUI ఉదా: కందము,ద్విపద,ఉత్సాహము మొదలైనవి.

.**ఉపజాతులు**: *జాతుల ఆధారంగా ఏర్పడినవి ఉపాజాతులు.

*జాతులలాగేఉపజాతులు కూడా దేశీ ఛందస్సులే. అంటేఇవి తెలుగు భాషకు సంబంధించినవి.

*వీటిలో కూడా మాత్రా గణాలుంటాయి. కానీ ప్రాస నియమం ఉండదు.

*ఇవి కేవలం తెలుగు భాషకు సంబంధించిన పద్యాలు. వీటిపైసంస్కృత ఛందస్సు పభ్రావం లేదు.

*ఉప జాతులలో యతికిబదులుగా ప్రాసయతి వాడవచ్చు.

*వీటికిప్రాస నియమం లేకపోవడం వల్ల, గేయ ఛందస్సుకు మరింత దగ్గరగా సహజమైనవిగా ఉంటాయి.
ఉదా: తేటగీతి, ఆటవెలది, సీసం, మంజరీద్విపద. ముత్యాల సరాలు:
ఇదిమాత్రాబద్ధమైపాడుకోవడానికిఅనుకూలంగా ఉంటుంది.

సాధన:

ఈ క్రిందిపద్య పాదాలకు గురువుల గుర్తించి గణ విభజన చేయండి.

1. స్వామి ఎన్నడూ లేని ముచ్చట మహాశ్చర్యంబుగా వింటినీ

2. వారిద పంక్తిలో వెడలి వచ్చు మెరుంగుల పిండు నా సఖీ

3.విపరీత పతీర భాష లేమిటికినుర్వీనాథ! యీా పుత్తగ ్రా

4. నీ పుణ్యతనువువలనన

5.గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు సే

6. నమ్మిపోయెదము సుమ్మమ్మ మఱాకు

7.కలుగఁడేనాపాలి కలిమి సందేహిం పఁ గలిమిలేములు లేక గలుగు

8. నాళీకాప్తుఁడు గోచరించుట మున్ పత్ర్యూష కాలంబునన్

9.దినమణీ! రమణీయ విగ్రహా! దీప్తకుండలిత గ్రహా!

10 శివ దేవుడననొక్క శివ భక్తియుతుడు

## 4.అలంకారాలు

*అలంకారం =ముస్తాబు

*కవులు కావ్యమును కన్యతో పోల్చి చెప్పారు.

*అలంకారాలు కావ్యమునకు సౌందర్యాన్ని కలగజేస్తాయి.

*సౌందర్యం రెండు రకాలుగా ఉంటుంది:

1.బాహ్య సౌందర్యం, 2.అంతఃసౌందర్యం

అలంకారాలు పధ్రానంగా రెండు రకాలు

1. శబ్దాలంకారాలు 2. అర్థాలంకారాలు

*శబ్దమేపధ్రానంగా గలవి శబ్దాలంకారాలు. ఇవి కావ్యానికిబాహ్య సౌందర్యాన్ని కలగజేస్తాయి.

*అర్థమేపధ్రానంగా గలవి అర్థాలంకారాలు. ఇవి కావ్యానికిఅంతః సౌందర్యాన్ని కలగజేస్తాయి.

I. **శబ్దాలంకారాలు** *అర్థం పధ్రానంగా లేకుండా, వాడేపదాలను ఆధారంగా చేసుకొని, వినసొంపుగా అనిపిస్తేఅటువంటివి శబ్దాలంకారాలు.

*శబ్దం పధ్రానంగా కవిత్వానికిఅందాన్ని చేకూర్చేవి శబ్దాలంకారాలు.

ఉదా: 1. అన్నానికి అరిటాకు -సున్నానికి తంబాకు -పుణ్యానికి స్వామి పాదంతాకు

2.ఢిల్లీకిరాజైనా అమ్మకు కొడుకే! పైరెండింటిలో అర్థానికిప్రాధాన్యత ఉంది

1. కా కికీ కుకి కీ కుకి కికి కి

2.డిల్లకు డిల్లకు డిల్లకు డిల్లా డిల్లకు డిల్లకు డిల్లా పైరెండింటిలో శబ్దానికిప్రాధాన్యత ఉంది. ఆ శబ్దాలకు ఎలాంటిఅర్థం లేదు.

*కేవలం శబ్దాల ఆధారంగా పదాలను పునరావృతం చేయడం ద్వారా కావ్యానికిఅందం చేకూరితేఅవి - శబ్దాలంకారాలు.

*అర్థం పధ్రానంగా కవిత్వానికిఅందాన్ని చేకూర్చేవి అర్థాలంకారాలు.

*శబ్దం పధ్రానంగా కవిత్వానికిఅందాన్ని చేకూర్చేవి శబ్దాలంకారాలు. ఇక్కడ అర్థం కంటేశబ్దాలకేఎక్కువ ప్రాధాన్యత -పదాలను లేదా అక్షరాలను వాడేవిధానానికిప్రాధాన్యత.

శబ్దాలంకారాలు పధ్రానంగా 3 రకాలు:

1. అనుప్రాస అలంకారం

2. యమకం

3. ముక్తపదగ్రస్తము

1. అనుప్రాస అలంకారం: 4 రకాలు.

అవి: 1. వృత్త్యా నుప్రాస 2.ఛేకానుప్రాస 3. లాటను ప్రాస 4.అంత్యానుప్రాస

ఉదా: 1. లచ్చి పుచ్చకాయ తెచ్చి ఇచ్చింది.

2.ఘుళ్ళు ఘుళ్ళుఘుళ్ళు మంటూ మెరుపల్లె తుళ్ళు

3. కమలాక్షు నర్చించు కరములు కరములు.

4. ఓ హారిక!జోహారిక!!

5. ఆహారం చూడు ఎంత బావుందో! ఆహారం చూడు ఎంత

బావుందో

6.గోదారిగట్టు గట్టు మీద చెట్టు చెట్టు కొమ్మన పిట్ట పిట్టవేసిందిరెట్ట

7. మాత తమరు నిమిషం లో చేరారు. మా తాత మరు నిమిషం

లో చేరారు.

8. ఈ మహారాజు సాక్షాత్తు ఈశ్వరుడే.

9. తోటలో నా రాజు తొంగి చూసెను నాడు, నీటిలో ఆ రాజు నీడ నవ్వెను నేడు

సాధన:

1.పైఉదాహరణలలో శబ్దాలను గమనించి, అలాంటిమరికొన్ని ఉదాహరణలు రాయండి.

2.మీకు నచ్చిన పాటలు, గేయాలలో ఉన్న శబ్దాలను, అర్థాలను గమనించండి. అర్థాలంకారాలు *అర్థం పద్రానంగా కావ్యానికిఅందాన్ని చేకూర్చేవి అర్థాలంకారాలు.

*అర్థాన్ని ఆశయిర ంచుకుని ఉండేవి అర్థాలంకారాలు. *అర్థమేపద్రానంగా గల అలంకారాలు

## అర్థాలంకారాలు.

*అర్థాలంకారాలలో ముఖ్యంగా ఉపమానం, ఉపమేయం ఉంటాయి.

1. ఉపమేయం: ఏ వస్తువును పోల్చుతున్నామో అదిఉపమేయం.

2. ఉపమానం: ఏ వస్తువుతో పోల్చుతున్నామో అదిఉపమానం.

3. ఉపమావాచకం: పోలిక చెప్పడానికిఉపయోగించేపదం. ఉదా: వలె, లాగా, లా,పోలె, పోలెన్, వోలె, వోలెన్, భంగి, కరణి,ఛందంబున, విధంబున, ,వంటిమొదలైనవి.

4. సమాన ధర్మం: ఉపమానం, ఉపమేయం రెండింటిలోనూ సమానంగా ఉండేలక్షణం లేదా గుణం లేదా ధర్మం

. ఉదా: ఉపమాలంకారం, ఉత్ప్రేక్షాలంకారం,రూపకాలంకారం, అర్థాంతరన్యాసాలంకారం, శ్లేషాలంకారం, దృష్టాంతాలంకారం, ఉల్లేఖాలంకారం, విరోధాభాసము, వ్యాజస్తుతి, స్వభావోక్తి, సమాసోక్తి.

ఉదాహరణలు: 1. ఓ కృష్ణా నీ కీర్తి హంసవలె ఆకాశగంగ యందు మునుగు చున్నది

2. వర్షాధార వోలె వచ్చు చీకటిలో మట్టి దీవెన నిలుచు మాట కల్ల.

3. సంసార సాగరం ఈదటం బహుదుర్లభం.

4. ఆ ఉద్యానవనములు నీళ్లు చెవులు రిక్కించి చెంచల నేత్రములతో చెంగు చెంగున దూకుతూ ఉన్నవి

సాధన:

*మీరు నిత్య జీవితంలో ఉపయోగించేఇలాంటికొన్ని వాక్యాలు రాయండి.